విషయ - శీర్షికలు - అనుక్రమణిక. సంపుటము-8 సంచిక-12

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౮. } చెన్నపురి: వికారి సంవత్సర జ్యేష్ఠమాసము. { సంచిక 12.

అల్పపదార్థములుసహిత మనాదరణీయములు గావు.

లోకములో నల్పపదార్థములవలనసహిత మత్యధికలాభము కలుగవచ్చును. కాఁబట్టి యల్పమని దేనిని నిరాకరింపరాదు. "ఇది యల్ప మయినది; దీనివలన నేమి ప్రయోజనము !" అని సాధారణముగా ననుచుందురు. కాని యట్టియనాదరభావము న్యాయ మయినది కాదు. అనేకల్పాంశములనుబట్టియే యనంతఫలములు కలుగునట్లుగా భగవంతుఁ డేర్పఱిచి యున్నాఁడు. ఈసత్యమును దెలిపెడి చిన్నచరిత్రము నొక దాని నిం దుదాహరించుచున్నాము—

మున్నూటయేఁబదిసంవత్సరములక్రిందట నింగ్లండుదేశములోని యొకపల్లెయం దొక స్త్రీ పసిబిడ్డను రొమ్మున నదుముకొని యిటునటు బెదరిబెదరి చూచుచు నిరుప్రక్కలను పూఁబొదలతో నిండియున్న పుంతను బడి యొక్కతెయ మిట్టమధ్యాహ్నవేళ నడుచుచుండెను. ఆశిశువు నెక్కడ నైన దిగవిడిచి పోవలెనని యాకాంత యుద్దేశ మయినట్టు మీరు కనిపట్టి యుండవచ్చును. ఇట్లామె కొంతదూరము నడచి యెవ్వ రయిన వచ్చుచున్నా రేమోయని ముందుకును వెనుకకును పుంతపొడుగునను జూచి, యెవ్వరును లేనందునకు సంతోషించి, యొకమొండిగోడ దాఁటి పొలములో నికిఁ బోయి, యొకచెట్టునీడను మెత్తనిగడ్డిమీఁద నొకబట్ట పఱిచి నిదురించుచున్న యాపసిపాపను నిద్రాభంగము కలుగకుండ మెల్లఁగా దానిమీఁదఁ బరుండఁబెట్టి, యడుగులు తడఁబడ వడివడిగా నడచి మొండిగోడను మరల దాఁటి, పుంతనుబడి వెనుకఁ దిరిగిచూడక తనదారినిబోయెను.

అంతటఁ గొంతసేపటి కాబిడ్డఁడు మేలుకొని యేడిచియేడిచి యాఁకలిచేతను ఎండవేఁడిమిచేతను బడలి మరల నిద్రపోయెను. అప్పు డొకబాలుఁడు బడి విడిచిన తరువాత భోజనమునకయి బయలుదేఱి యీలలు వేయుచు, ఇరుపార్శ్వముల నున్న పొదల పూలు గోయుచు, చెట్లమీఁది పిట్టలమీఁద రాళ్ళు విసరుచు, మహానందమొప

ముతో నొక్కఁడును ఆపుంతమార్గమున చేరువపొలములో నున్న తవయింటివంక నడుచుచుండెను. ఇట్లు వినోదించుచు నాపిల్లవాఁడు మొండిగోడయొద్దకు వచ్చునప్పటికి పొలములోపల కూయుచు నెగురుచున్న మిడుత యొకటి వానికంటఁబడెను. ఆబాలకుఁ డామిడుతను బట్టుకోవలెనని నిశ్చయించి మొండిగోడను దాఁటి, లోపలికి దిగెను. వాఁ డెంతో దూరము నడవకముందే గుడ్డలో నేదో చుట్టఁబెట్టఁబడి యున్నట్టు వానికి పొడకట్టెను. బాల్యచాపలముచేత వాఁడు సమీపమునకుఁ బోయి యది యేమని వంగి చూచెను. ఆబట్టలోనిది మనుష్యశిశు వయినట్టు తెలిసినప్పుడు వానికిఁ గలిగినయద్భుతమింతయంత యని చెప్పుటకు శక్యము కాదు. ఆశిశువు చచ్చినదో బ్రదికియున్నదో తెలియక మొట్టమొదట ముట్టుకొనుటకుఁ గొంత సంశయించెనుగాని చపలత్వము వదలఁపలేక మెల్లఁగా ముట్టుకొని మేను నిమిరెను. చేయి తగులఁగానే శిశువు మేల్కొని యేడువ మొదలుపెట్టెను. అప్పు డాశిశువు నేమి చేయుటకును దోఁచక యించుక త్రొక్కులాటపడి కడకు కరుణాప్రేరణముచే వాఁ డాపసిబిడ్డ నెత్తుకొని గోడ దాఁటి తిన్నఁగా తల్లియొద్ద కింటికిఁ దీసికొనిపోయెను. ఆబాలునితల్లి దయాళురాలు; ఆమె తాను గన్నబిడ్డ లనేకు లున్నను దిక్కులేని యాశిశువునుగూడ పెంచుటకు నిశ్చయించెను. ఒక్కమిడుతవలన శిశువునకు ప్రాణరక్షణము కలిగినదని విన్నప్పు డామె కాశిశువుమీఁద మఱింతకనికరము కలిగెను.

ఆమె పోషణమునం దీప్రకారముగా నేండ్లు గడచెను. పాలపాపఁడు పెద్ద పిల్లవాఁ డయ్యెను; పిల్లవాఁడు పెద్దవాఁ డయి యౌవనవంతుఁ డయ్యెను. అంతట నతఁడు లండన్ నగరమునకుఁ బోయి స్వకాయకష్టమువలనను పూనికవలనను వర్తకుఁ డయ్యెను. ఈశ్వరానుగ్రహమువలన నతఁ డంతకంతకు ప్రబలుఁ డయి లండన్ నగరములో నెల్లను సుప్రసిద్ధుఁ డయ్యెను. ఆకాలమునందు రాజ్యపరిపాలనము చేయుచుండిన యెలిజబెత్తురాణి యాతనికి ప్రభుపట్టము నొసఁగి గౌరవించి, పలుమా ఱాతనిని దనయొద్దకు రప్పించి ముఖ్యమయినరాజ్యాంగవిషయములయం దాతనియాలోచన గొనుచుండెను. ఈరాణికాలమునందే యింగ్లండునందు వాణిజ్యము మహోన్నతదశకు వచ్చెను. సర్ థామస్ గ్రెష్షా మనఁబడిన యాతఁ డాదేశపువాణిజ్యాభివృద్ధికి గుఱుతుగా "రాయల్ ఎక్స్ఛేంజి" అనుపేర నొకవాణిజ్యశాల కట్టించెను. మహారాజ్ఞి యాగృహమునకు శంకుస్థాపనముచేసి, యామహోత్సవదినమున నాతనితో విందారగించెను. ఆమందిరము ముగింపఁబడినతరువాత నాతఁడు చేసినప్రసంగసమయమున నొకమిడుత నున్నశాసనమున నెత్తుగా నుంచి మహాజనుల కందఱకును దానిని జూపి తాను మిడుతవలనఁ గాపాడఁబడినకథను జెప్పి యల్పవస్తువులని వేనిని నిరాకరింపవలదని హితబోధము చేసెను.—*Children's Friend.*

రాత్రి దీపము వెలుఁగున నొకరి కొకరు సంపడిలోఁ దమతమసంబంధములను దెలుపుకొని ముచ్చటించుటయే కాని యొకరితో నొకరు నిమిషమైన మాటాడలేదు.

నాఁడు మధ్యాహ్నమున భోజనానంతరమున నించుక కళయనించి శంకరాజీయును మాధవరాయఁడును లేచి యొక గదిలో కుర్చీలపైఁ గూరుచుండఁగా నించుమించుగ ముప్పదియారేండ్లప్రాయము గల యొకతన్వంగి వివిధము లయినభక్ష్యముల నొక వెండిపళ్లెరమున నుంచి యొక చేతసంధించి రెండవచేత వెండిచెంబును బట్టుకొని శుభ్రమైనపట్టుచీరతో వారిపంక వచ్చుచుండెను. ఆమె వెంటనే యేఁబదియేండ్లప్రాయము గల మఱియొక యింతి తొంటిచానచందమునసే పళ్లెరమును చెంబును బట్టుకొని చూపట్టెను. ఇట్లు వారు సమీపించి తాము దెచ్చినపదార్థములను గ్రింద నుంచి యొక నిమిష మాశంకరాజీమాధవరాయలం బరికించిరి. వారును నా స్త్రీల నెప్పుడో చూచి మఱచి మఱల జ్ఞాపకము దెచ్చికొనుచుండినట్లు చూచుచుండిరి. ఇట్లు వారి యన్యోన్యావలోకము నడుచుచుండ ముందు నిలిచినయంగన శంకరాజీ నుద్దేశించి యిట్లు పలికెను.

"అన్నయ్యగారు! మా కేశవుఁడును మురారియును పరదేశమున స్వతంత్రించి క్రొత్తగ మే మెఱుఁగని కులగోత్రములు గలసంబంధములతో రాలేదు. మాకుఁ బ్రపంచకమున నింత కన్న నాప్తులు శరణి యెంచుకోఁదగినయాప్తులు మీరు. మీయుపకారము మాహృదయమున బాగుగ నాటియున్నది.

మాధవరావు వెలవెలఁబారెను; శంకరాజీ వారిని తేరిపాఱఁ జూచి మిక్కిలి యాశ్చర్యపడి "అమ్మా! లలితా! నీవా? హైమవతీ! నీవా తల్లీ! మీరింకను బ్రతికియున్నారా? ఇరువదియేడులక్రింద జరిగినసంగతి నామనోలోచనముల కిపుడు గట్టినట్లున్నది. అయ్యో! నా నేత్రములను నేను నమ్మ లేనట్లున్న దేమి!" అనిపలికెను.

హైమవతి కొంతసేపు ఆశ్చర్యమున మునిఁగి తేలి "నాయనలారా! మామేలును గోరి మాకప్పుడంతయుపకార మొనరించిన దయామహోత్తములను జూడకుండ నీ లోకమును విడిచెద మేమోయను మావిచారము నేఁడు వదలినది. ఇఁక మాయానంద సముద్రమునకు దరిలేదు. ఈప్రకారముఁ గాని మాయందు నాఁడు మీరు గనుపరచిన దయయును నందుకు మాకృతజ్ఞతయు నితరేతరమును దేటపడవని మన కీసంబంధమును విధి గలుఁగఁజేసెను." అని వాక్రుచ్చెను.

పిమ్మట నాకాంత లిరువురును దాము దెచ్చినపదార్థములను శంకరాజీ మాధవరాయ లుపయోగించుచుండ శ్రీకూర్మమున సమంత్రకముగా నారాయణభట్టుచేత లలితకు మంగళసూత్రమును గట్టించి శంకరాజీ యేగినది మొదలు తమవృత్తాంతమును సమ

స్తమును వారికి నివేదించిరి. ఇంతట కోటనుండి జగన్మిత్రపండితుఁడును నారాయణరావును బాలురను దీసికొనివచ్చిరి. నారాయణరా వొకనిమిషము పరికించి శంకరాజీ గారిని గుర్తుపట్టి యత్యాశ్చర్యమును సానందమును బొందెను. అంచెలును కాంభుక్త గారి దౌర్జన్యమునుగూర్చి కొంతసే పిట్లు మాటాడిరి:—

శంకరాజీ—కాంభుక్తకుఁ దగినశిక్ష యైనదా? హైమవతీ!

హైమ—క్రోధోద్రేకమున అట్టి శిక్షకై ప్రయత్నించినాముకాని నాకుఁ దరువాత మిక్కిలి జాలియైనది.

శంకరాజీ—తుద కానిర్భాగ్యపుభుక్తసంగతి యేమయినది!

నారాయణ—అతనికి అభిమానస్థాన మైన యతనిచిన్నభార్య యాసందడిలోఁ గనపడలేదు. అంతకన్న నతనిసంగతి మేము ఆప్రాంతమును విడువకమును పధిక మేమియు లేదు.

శంకరా—ఏమయినట్లో?

నారా—ఆరోజున రౌతుల నగ్రహారమునకు నడిపించినవాఁడు అమీరాఫ్‌ఖాన్.

కేశవరావు—అమీరాఫ్‌ఖా నెవరు?

శంకరా—అప్పటిఫౌంజుదారుగారికి దగ్గిర బంధువుఁడు.

కేశ—ఢిల్లీలో నాఁడు హరిపంతులగారిని బట్టుకొనిన యమీరాఫ్‌ఖాన్ సాహేబా?

శంకరా—అవును; అతఁడే, మొదట శ్రీకాకుళమునుండి గోలకొండ కరిగి యక్కడ సుల్తానుగారి యాగ్రహామునంది ఢిల్లీనగరమున స్థిరపడియెను.

కేశ—కాంభుక్తగారి యింటిపే రెవరు?

శంకరా—మెట్టవారు.

నారాయణ—ఏమికేశవ! అంతగా నడుగుచున్నావు?

శంక—హరిపంతుల నాదుర్మార్గుని బారినుండి మనకేశవరావు తప్పించెను.

కేశ—నేను కాంభుక్తగారి భార్యవృత్తాంతము నించుక యెఱుఁగుదును?

శంకరా—ఎట్లు?

కేశ—అమీరాఫ్‌ఖానుగారియింట మహమ్మదీయమతప్రవిష్ట యైన యొకబ్రాహ్మణితో నాకు రహస్యముగా మాటాడుట దటస్థించెను.

శంకరాజీ—ఆశ్చర్యముగా నున్నది. ఏలాగునఁ గలిగినది?

కేశ—నేను దైవసాక్షిగాఁ జెప్పుచున్నాను. నాఁడురాత్రి నిశీథమున నా కామె

కబురుపంపినపు డేమి దురుద్దేశమునఁబో యని నేనుపడినయడలు దైవ మెఱుఁగును.

శంకరా.—దురుద్దేశము కాదాయేమి?

కేశవరావు—దురుద్దేశమునఁ గాదు. నేను శ్రీకాకుళ నివాసుఁడనని యామెవిని యచటి వార్తలను నన్నడుగుటకు, ఆమె మొట్టకాంభుక్తగారినిగూర్చియు తులసీ కాశీపతిచైనులుగారిని గూర్చియు నన్నడిగెను. నన్నుఁబిలిపించుట కంతకన్న వేఱుద్దేశములేదు.

నారా—తప్పకుండ నామె రుక్మిణియె.

కాంభుక్తగారివృత్తాంతమును దెలిసికొని యందఱును నొకటి రెండునిమిషములు జాలిపడిరి.

పందొమ్మిదవ ప్రకరణము.

రాయఘురుపట్టణమున శంకరాజీయును మాధవరాయఁడును నొకమాసము రోజాలుండి పిమ్మట గోలకొండ కరిగిరి. అది పైతృకభూమి యగుట నందు వారిజీవితశేషములను బుచ్చిరి. హరిపంతులకుఁ దా నొప్పగించిన ద్రవ్యము నంతను నతఁడణాపయిసలతోఁగూడ మఱల వారి కిచ్చివైచెను. ఆవిత్తము వారిజీవితశేషమును సౌఖ్యపఱచి పిమ్మట వారసత్వముచే కేశవరావును మురారిరావునుగూడ సమృద్ధి యనిపించెను.

తననామములో గౌరవార్థ మయిన తుదపదమును రావుగా మార్చికొనిన నారాయణభట్టు స్వదేశమున మరల నివసించు నభిలాషగలవాఁడై మొదట గోలకొండలో నొకసంవత్సరము సుల్తానుగారి కొలువుననుండి క్రమముగా శ్రీకాకుళమున భక్షీ యను నుద్యోగమును సంపాదించుకొనియెను.

నారాయణరావి ట్లుద్యోగమున ప్రవేశించినతరువాత నొకనాఁ డొకభిక్షుకుఁడు వారియింటికి బికిరమున కేతెంచెను. విల్లువలె వంగిపోయి ముడుతలుపడిన శరీరమును, పిల్లులమొఱ ననుకరించు కంఠధ్వనియును గలిగి వాఁడు నారాయణరావుగారి కంటఁబడఁగానె జేబులోనుండి యొకరూకఁదీసి వానిచేతి నతఁ డుంచెను. దానిఁ బుచ్చుకొని వాఁడు బ్రహ్మానందమునంది భక్షీ ననేకవిధముల స్తోత్రము చేసిపోయెను. భక్షీ మఱునాఁ డుగూడ నాబిచ్చగానివిషయమునఁ దొంటిచందముననే జరిగించెను. ఈప్రకారము పది రోజు లానందించియు నొకనాఁ డయినను వానికిఁ దనతో మాటాడుటకు నవకాశ మీలేదు. మఱునాఁ డాబిచ్చగాఁడు వచ్చువేళకు భక్షీ తనభార్యతో మాటాడుచుండి

వానిధ్వని వినఁగానె యెప్పటి యట్ల తాను వానిచేత కొంకమూఁకనుంచి భార్యను మఱి యొకటి విస్తృత నారెండుదూకలను వాఁడందికొని యెంతో ప్రయాసతో వానిని స్తోత్రము చేయుట కారంభించఁగా నతని నివారించి భక్తి యిట్లుపలికెను.

“అయ్యా! తాతగారు! ఈరోజున మాయింటికి దేవతార్చనకు దయచేయఁగలరా?”

“బాబుగారు! మీకు నా మీద నంతదయ గలిగినది కాని నేను దానికిపాత్రుఁడనుగాను.”

భక్తి—ఏమి అలాగున ననుచున్నారు?

భిక్షుకుఁడు—మాఅగ్రహారములో నాకును తక్కిన యందఱకును రెండుదశల క్రిందట కొంచెము అంశ గలిగినది. ఈరోజున ఆసంగతి దాచితినా తేఱుదాగునా? మీరు అధికారులు మీదయ పోఁగొట్టుకొన్న నేనేలాగున బ్రతుకుట?

భక్తి—మీకాపుర మెచట?

భిక్షుకుఁడు—మాకాపుర మెచటనా! పొన్నాడ.

భక్తి—మండజగన్మిత్రశాస్త్రిగారి నెఱుఁగుదురా!

భిక్షుకుఁడు—ఎఱుఁగకేమి! ఆయన నేను ఒకబడిలో చదువుకొనినాము. ఆయన కాశీనవద్వీపము మొద లయినస్థలములకుఁబోయి ప్రసిద్ధి సంపాదించికొనినారు. నేను నలుగురిచేతను దాత ననిపించుకొని వచ్చినబ్రాహ్మణునకు లేదనకుండ పాస్త్రోదక మిచ్చుచు నేకాధ్వర్యముగా పొన్నాడాగ్రహారమునకు పదునైదేఁడులు భుక్తాంగము చేసినాను. ఎన్నో కన్యాదానములు చేయించినాను. ఎన్నో వడుగులు చేయించినాను. బాబుగారు! నామాట నేను చెప్పుకొనుట యెందుకు? కాంభుక్తపేరు దేశదేశములఁ బ్రసిద్ధి కెక్కినదికాదా? నా బ్రతుకు ఇప్పు డింతమట్టుకు వచ్చినది. పెద్దకాలము! ఇల్లును తిరుగలేను. నాతోడివారు చాలమంది దుక్కలు లాగున నున్నారు. నాకన్న పెద్దవారు కొందఱు చిత్రికలలాగున తిరుగుచున్నారు. బాబుగారు! నాపాప మెట్టిదో మాటాడుటకు వగరుపు. నడుము వంగిపోయినది. మీరు పదిరోజులనుండి నాకు బాధ లేకుండ పుణ్యము గట్టుకొనుచున్నారు.

భక్తి—అయ్యా! మీమాట యీపట్టణములో బాగుగ చెల్లుచుండెనఁట!

భిక్షుకుఁడు—ఈపట్టణములో అమీరాఫ్ఖానుసాహేబు కోటకు పేటకు నరిపడి యుండెను. నామాటయన్న నతఁడు సిరసా వహించుచుండెను.

భక్తి—అతఁ డీనడుమ నిక్కడకు వచ్చినాఁడట విన్నారా!

భిక్ష—అయ్యో! బాబు! వానినిచూచుటకు మొన్న వెళ్ళినాను. ఇప్పు డీ యవస్థలో నన్నెవ్వరు చూతురు? నన్ను దేవిడిదగ్గిరకు రానీలేదు.

భక్షీ—ఆయనభార్య మహాధర్మాత్మురాలునుండీ. మొన్న తులసీకాశీపతిశైవులుఁగారికి రహస్యముగా రెండువందలవరహాలు ఇచ్చినదఁట. మీరుగూడ వొకమాఱు వెళ్ళరాదటయ్యా? రేపు శుక్రవారము. ఖాన్‌సాహెబు నమాజుకుఁ బోవును. అప్పుడు దయ చేయుఁడు.

భిక్షుకుఁడు—బాబుగారు! మీసెల వయినదిగనుక రేపుతప్పకుండ సమయము చూచికొని వెళ్ళిచూచెదను.

భక్షీమాటప్రకారము తప్పకుండ అమీరాఫ్‌ఖాను నమాజున కరిగినపుడు వాని యింటికరిగి శాంభుక్తనాంచారికిఁ గనపడియెను. ఆమె తనపూర్వబంధుత్వము వానికిఁ జెప్పక రెండువందలవరహాలు వానికిచ్చి వానిజీవితశేషమును సుఖముగాఁ బుచ్చుకొమ్మని యానతిచ్చెను. తరువాత భిక్షుకుఁడు భక్షీ యిచ్చిన యాలోచనప్రకారము నడిచినందునఁ దన కంతలాభము చేకూరెనని యావిశ్వాసముచేత మరల నాతనియొద్దకు తనసంతోషమును కృతజ్ఞతను గనఁబఱచుటకు వచ్చినపుడు భక్షీ దనచరిత్రమందు వానికిఁ గలసంబంధము నంతను జెప్పెను. అప్పుడు వాఁడు దనపూర్వప్రవర్తనమునకుఁ బశ్చాత్తాపమును బొంది మరి భక్షీగారి యెదుటికి రాలేక కొద్దిరోజులలోనె తనదౌర్భాగ్యపు జీవితము నంతపుచ్చుకొనియెను.

మొదట నారాయణరావును దరువాత నతనిపెద్దకొడుకును చిరకాలము శ్రీకాకుళపుఫౌంజుదారును భక్షీగా సేవించినందున క్రమముగా నారాయణరావుగారి వంశనామము భక్షీగా మాఱినది. శ్రీకాకుళములో మహమ్మదీయప్రభుత్వ మున్నపుడు భక్షీవారు విశేషాభివృద్ధిలో నుండిరి.

రఖమాబాయిగారివర్తన మత్యంతసరళముగా నుండును. మాటలయం దేమి ప్రవర్తనమం దేమి వగలు అన్నమాట యామెకు తెలియదు. ఆమెయొక్క సరలత చూచి తీరవలయునే గాని యిట్టిదని యెంతవర్ణించినను సంపూర్ణముగాఁ దెలియఁ జాలదు. ఆమె యెల్లప్పుడును తనకర్తవ్యమునందే చిత్తము గలిగియుండును. ఇతరమైన యధిక ప్రసంగముల కెన్నఁడును పోదు. ఆమెను క్రొత్తఁగాఁ జూచువారు, ఆమెసరళతను జూచి, ఆమె యెవరో సాధారణపుస్త్రీయని యెంచుదురేగాని యింత గొప్ప విద్వాంసురాలని సంశయింపఁజాలరు! గణితము, వ్యాకరణము, ఇతిహాసము మొదలగు గహనమైన శాస్త్రములయందు నీమెకుఁగల మార్మికపరిజ్ఞానమునుజూచి, ఈమె శారదాదేవియొక్క యవతారమా యేమియని సంశయింపవలసియున్నది! బాలికలకుఁ జదువుచెప్పెడి యుపాధ్యాయినులకు నుపాధ్యాయినియైన రఖమాబాయిగారి విద్యాతిశయము వేరుగా వర్ణింపవలెనా? కావ్యములయందును, కుట్టుపనియందును, ఈమెకు విశేషప్రీతికలదు. ఈమెశిష్యురాండ్రు పలువు రీమెవలెనే ప్రవర్తించుటకు యత్నించుచున్నారు. అహా! ఏమి యీమెభాగ్యము! మొదటమొదట, లేడీసూపరింటెండెంటయిన లిటిల్ దొరసానికి నీమెసద్గుణములు దృశ్యమానములయినవి కావు. కాని సుగుణములు చాలరోజులు దాగియుండవుగనుక, క్రమక్రమముగా లిటిల్ దొరసానిగారికి రఖమాబాయిగారి సద్గుణములు దృశ్యమై యామెయం దధికవిశ్వాసమును, భక్తియుఁ గలిగెను! ఈదొరసానిగారు సీమకు వెళ్లిపోవునప్పుడు, అడుగనిదే తాను రఖమాబాయిగారికి నొక యోగ్యతాపత్రిక యిచ్చినది. ఆపత్రిక యీచరిత్రముయొక్క తుదను ప్రచురించెద. ఆపత్రిక చూచినయెడల నీదొరసానికి రఖమాబాయియందు నెంతగౌరవము కలదో తెలియఁగలదు. ఇట్లు స్వపరిశ్రమవలనను, స్వసద్గుణములవలనను, సదాచరణమువలనను, రఖమాబాయిగారు లోకపూజ్యతకు నర్హులైరి!

ఇట్లు కొన్నిరోజు లయినతరువాత మిస్ లిటిల్ దొరసాని ఇంగ్లండు దేశమునకు వివాహనిమిత్తమై పోవఁదలఁచి, తనయుద్యోగమును వదలుకొనెను. ౧౮౯౫వ సంవత్సరమున ఆగష్టునెలలో దొరసానిగారు తనపనికి రాజీనామాయిచ్చి వెళ్లిపోయెను. అప్పుడు ఇంతగొప్పపని యెవరికి నియ్యవలయునని సంస్థానాధీశ్వరునికి సంశయము గలిగెను. మిస్ మిచల్ దొరసానిగారికి, నాలుగువందల యేబదిరూపాయిల జీతము, ఉండుటకు గొప్పబంగళా, కావలసిన పరిచారకులు, రెండుగుఱ్ఱములబండి, సంస్థానమువా రిచ్చుచుండిరి. కొలాపురసంస్థానమునందుఁగల బాలికాపాఠశాలల కన్నిఁటికిని, ఆమెయే యధికారిణిగా నుండెను. ఈపనులన్నియుఁ జేయుటకు ఇంగ్లీషుస్త్రీతప్ప నితరు లెవ్వరును సమర్థురాండ్రు కారని బహుజనుల యభిప్రాయము.

కనుక మఱల యెవరికైన ఆంగ్లేయ స్త్రీనిఁ దెచ్చి యాపని యియ్యవలెనని, సంస్థానము
లోని యధికారులు తలఁచిరి. కాని యిట్టిపనులనేగాక యింతకంటె గొప్పపనులను
గూడ నిర్వహించునంత విద్యయు, సామర్థ్యమును రఖమాబాయిగారికిఁ గలవని కోలా
పురములోని యనేకవిద్వాంసులకుఁ దెలియునుగనుక, అపట్టణమందలి విద్యావిలా
సము, జ్ఞానసాగరము మొదలైన పత్రికలు, రఖమాబాయిగారికిఁ దప్ప నితరులకు
సూపరింటెండెంటుపని యియ్యఁగూడదని, యధికారుల కుపదేశించెను. ఇట్లు పత్రి
కలు, రఖమాబాయి యోగ్యురాలని శ్రీమహారాజా ఛత్రపతిగారికి తెలిఁగింపఁగా,
వారును, దివాన్ గారును, సభికులును ఆమోదించి, అనస్థానప్రదమైన గొప్పయుద్యో
గము రఖమాబాయికి నిచ్చిరి. ఈమె కీయుద్యోగ మొక యమూల్యభూషణమని
చెప్పవచ్చును. ఈపతిప్రతాతిలకమునకు లేడీ సూపరింటెండెంటుపనికంటెను అధి
కమైనపని యిచ్చినను శోభించఁగలదని చెప్పుటకు సందేహములేదు. కాని మనదేశమున
స్త్రీలకు నాలుగుమాఱులు జీతముఁగాని, రెండుగుఱ్ఱముల బగ్గిగాని, కావలసిన సేవ
కులఁగాని యెవరిత్తురు! లిటిల్ దొరసాని కిన్నూఱురూపాయిలు జీతముండెను. కాని
రఖమాబాయి హిందువు గనుక నామెకు నూఱురూపాయిలే చాలునన్నారు!!! జీత
మెంతైనను,అధికారము రఖమాబాయిగారి కిచ్చినందుకుఁ గోల్లాపురాధిపతిని మనము కొని
యాడవలసియున్నది. రఖమాబాయిగారికి నిట్టియధికార మిచ్చి మహారాజాగారు,
ఆమెనేకాక హిందూసుందరుల నందఱిని సన్మానించిరని చెప్పుటకు సందేహములేదు.
ఇటులనే యితరమహారాజులును, తమతమరాజ్యములలో స్త్రీవిద్యాభివృద్ధిని జేయు
దురుగాక.

ఇప్పుడు రఖమాబాయిగారికి దొరకినయధికారము బహుగొప్పదియు, మాన్యత
గలదియు ననుటకు సందేహములేదు. కాని యిందునుగూర్చి యామెకు లేశమాత్ర
మైన అభిమానమును, గర్వమును లేదు. తా నొక శ్రేష్ఠురాలనని గాని, ఇతరులు తన్ను
సన్మానింపవలెనని గాని యామెకు నెప్పుడును తోఁచక, ఈమె యెల్లప్పుడును మర్యా
దనువిడువక స్వకార్యమునందు దక్షురాలైయుండును. ఆమె యెల్లప్పుడును గృహిణికి
శోభించునట్టి బట్టలనే ధరించును. ఇంగ్లీషువేషముగాని, బూట్లు, మేజోళ్లు, మొదలై
వానిఁగాని యెన్నడును ధరించదు. ఈమె పాఠశాలలోఁ జదువుచెప్పునప్పుఁ డెవరైనఁ
బురుషులు పాఠశాలఁ జూడవచ్చినయెడల కుర్చీమీఁదనుండి లేచి నిలువఁబడును!
కూర్చుండవలసినదని వారెంతగా బలవంత పెట్టినయెడల, అచట బల్లమీఁదఁ గూర్చుం
డును. స్త్రీకి స్వాభావికమైన మర్యాదనువిడిచి యెప్పుడును పురుషులతో మాటలాడదు.
ఇటుల నెల్లప్పుడును వినయాది సద్గుణము లామెను సేవించుచునే యుండును!

విద్యవలన స్త్రీలు దాంభికురాండ్రగుదురనియు, అవిధేయలగుదురనియు, వారికి స్వాభావికములైన వినయమర్యాదాది సద్గుణముల నతిక్రమించెదరనియు, తమ విద్యాతిశయముం జెప్పుకొని మురియుచు గర్విష్ఠురాండ్రగుదురనియు, స్త్రీవిద్యాద్వేషు లొత్తియొత్తి చెప్పెదరు. ఈమాటలన్నియు శశశృంగములవలెను, ఆకాశపుష్పములవలెను, అత్యంతాభావములని సప్రమాణముగా స్థాపించుటకుం గాంబోలును సౌభాగ్యవతి రఘమాంబాయి గారవతరించిరి! గర్వమను దుర్గుణము 'విద్య' యను సద్వస్తువునం దెట్లుపుట్టునో తెలియకున్నది. గర్వము స్వతంత్రమైన యొకదుర్గుణము. అది విద్యావంతులయందేగాని, తక్కిన యితరులయందుం గానుపించదనిలేదు. విద్యావిహీనునియందుంగూడం గానుపించును. అక్షరశూన్యుండయిన మంగలిమంగాయకు, చాకలిగురవాయకు, కమ్మరిగుండాయకు గర్వమను దుర్గుణము లేదని చెప్పుట కెవ్వరు సాహసింతురు? అక్షరశత్రువులైన ఆచారపు అన్నమ్మ, చేదస్తపు చెలమమ్మ లందఱును గర్వము లేనివారేనా! ప్రాయికముగా అక్షరసహితులకంటె నక్షరరహితులే యెక్కువ గర్విష్ఠులుగ నుండుదురు. ఇట్లుండుటచే గర్వమను దోషము స్త్రీవిద్యయం దారోపించుట యుక్తమైయుండలేదు. ఎచ్చటనైన విద్యాధికులయిన పురుషులేమి, స్త్రీలేమి, గర్వము గలవారుగాం గానంబడిన, అది వారిస్వభావదోషమో, లేక సాంగత్యదోషమో అయియుండును, గాని విద్యాదోషము కానేరదు. ఇదియునుగాక యిట్టిగర్వమున కింకొక చిన్నకారణముగలదు కొద్దిగా సూక్ష్మవిచారము చేయువారికి ఆకారణము తెలియంగలదు. తనకు రెండుకాళ్లును, రెండుచేతులునుగలవని గర్వపడినమనుజుల మనమెన్నడయినం జూచితిమా? లేదు. ఇందుకుం గారణమేమి? అందఱుమనుష్యులకును, రెండుకాళ్లు, రెండుచేతులు నుండుటవలన అందునగుఱించి యెవ్వరును గర్వము వహించుటకుం గారణము లేదు. అటంగా నితరులకంటెం దమలో నేమైన నాధిక్యముగలిగినం గాని, మానవుండు గర్వము వహించండు. కనుక పురుషులలో నేమి, స్త్రీలలో నేమి యొకరిద్దఱికి విద్య నేర్చినయెడల గర్వముగలుగుట సంభావ్యము. కాని వారిలో ననేకులకు విద్య నేర్చినయెడల గర్వమునకు స్థానమే యుండదు. మొదట ఇంగ్లీషువిద్య యీదేశమునందు ప్రారంభమయినప్పుడు, ప్రవేశపరీక్షలోం గృతార్థులయినవారు ధన్యుల మనుకొనుచుండిరి. ఇప్పు డదేవిద్య ననేకులు అభ్యసించుటవలన, ఈకాలమునందుం బట్టపరీక్ష యిచ్చినవారికింగూడ గర్వమున కవకాశములేక యున్నది. కనుక స్త్రీవిద్యచే స్త్రీలు గర్వితలగుదు రేమోయని భీతియున్నచో, అందుకుం దగినయుపాయము స్త్రీలకుం జదువు చెప్పకయుండుట కాదు. స్త్రీవిద్యను ప్రోత్సాహపఱచి, బాలికాపాఠశాలలను వృద్ధిచేసి, జనానా స్త్రీలకుం జదువుచెప్పుటకుం దగినస్త్రీలను

నిశ్చయించి, అనేక స్త్రీలకు విద్యాదానము చేయుటయే విద్యవలనఁ గలుగు నన్న గర్వమును అణఁచుటకు నుత్తమోపాయము. ఇట్లనేక స్త్రీలలో బహువిద్యాప్రచారమయినయెడల, ఒకరికంటె నొకరు విద్యావతులయినందున, గొప్పవిద్య రాని స్త్రీల కెవరికిని గర్వము కలుగ నేరదు. గొప్పవిద్య వచ్చినవారికిని గర్వ ముండఁబోదు. ఎందుకనఁగా గొప్పవిద్యను సంపాదించి, మహాపండితులనియు, విద్వాంసులనియు నేటివఱకుఁ బేరొందినవారిలో నెవరో కొందఱుతప్ప, అందఱును వినయశీలు రని విఖ్యాతిఁ జెందిరి. కనుక విద్యవలన స్త్రీలకు భూషణప్రదములయిన వినయ మర్యాదాదిగుణములు లోపించక, అధికసంస్కృతిములయి వెల్లడిల్లునని చెప్పకతప్పదు.

కోలాపురములోని బాలికాపాఠశాలలును, బావడేయన్నగ్రామములోని బాలికాపాఠశాలలును, సరిగా జరుగుచున్నవా లేదాయని పరీక్షించుటకు సౌ. రమాబాయి ప్రతిదినమును, బగ్గీమీఁద నెక్కి యాయాపాఠశాలలకు వెళ్ళుచుండును. వెళ్లునప్పుడు వెంబడినిమిఠాయి, బొమ్మలు మొదలైనపదార్థములు తీసికొనిపోయి, పాఠశాలలోని చిన్నబాలికలకు నిచ్చి, విద్యయందు వారికి నభిరుచి పుట్టించును. కొద్దిగాఁ బెద్దబాలికలతోఁ బ్రియోక్తులుపలికి వారికి విద్యాప్రభావము బోధించుచుండును. ఈమె బాలికలకుఁ జేయుబోధ బహుశ్రావ్యముగా నుండును. ఆఁడుపిల్లల తల్లులతో మాటలాడునప్పుడు, వారిపిల్లలను పాఠశాలలకుఁ బంపుట విషయమై వారుస్వయముగా విద్య నేర్పుకొనుటను గుఱించి, బోధించి వారిమనసు త్రిప్పుచుండును. ఎప్పుడయిన నాదివారమునాఁడు, సభ్యస్త్రీలను పేరంటమునకు తనయింటికిఁ బిలిపించి, వారికి ననేకసంగతులను బోధించుచుండును!

ఈమె యింతయధికారసంపన్నురా లయినప్పటికి, పాఠశాలపని కాఁజేసికొని యింటికి వచ్చినతరువాత నీమె నెవరైనఁ జూచినయెడల ఇంతయధికారము గలస్త్రీయని యనుకొనఁజాలరు. ఈమె యుద్యోగము చేయుననికూడ నెవరికి సంశయము రానేరదు. ఇంటికి రాఁగానే యుద్యోగపుదుస్తులు తీసి విడిగానుంచి, వేరుబట్టలు కట్టుకొని యీమె యింటిపనులు చేయుట కారంభించును! ఒకవంటకత్తెను ఇద్దరుముగ్గురు సేవకులను పెట్టుకొని యన్నిపనులు వారిచేఁ జేయించి, తాను సుఖముగా కూర్చుండు నంతధనము ఈమెకు నీశ్వరుఁ డిచ్చియున్నాఁడు. కాని తా నట్లు చేసినయెడల, విద్య నేర్చిన స్త్రీలు సోమరిపోతు లగుదురన్న నిరాపనింద స్త్రీవిద్యయందు వారోపింపఁబడునని తలఁచి, యీగృహిణీలలామ, యింటిలోనివంట, పిల్లలకును పతికిని గావలసిన బట్టలు స్వయముగాఁ గుట్టుట, మొదలైనయింటిలోని పను లన్నియు స్వయముగాఁ జేయుచుండును! కేవలము విద్యలో నేగాక, కుట్టుపని, ఉన్నితో అల్లిచేసెడిపనులు,

స్వయంపాకము మొదలైనవానియందుఁగూడ నీమెకు నధికప్రవీణతగలదు! భిన్నభిన్న దేశములలోని పక్వాన్నములు రుచిగావండుట యీమెకుఁ దెలియును. ఇంతియకాక, శిశువులను బోషించుట, వారియారోగ్యరక్షణము చేయుట, వారికిఁ దగినయౌషధంబు లిచ్చుట నశాస్త్రీయముగాఁ బురుడుపోయుట మొదలైనపనులుగూడ నీమెకుఁ దెలియును. ఇట్లు సంసారమున కత్యంతావశ్యకంబు లయినపను లన్నియు నీమెయెఱుఁగును.

ఈమె ప్రతిదినముబాలికాపాఠశాలల నన్నిఁటినిజూచి, ట్రేనింగు కాలేజీచూచుటకు వెళ్ళును. సమయ ముండినయెడల నచ్చటియుపాధ్యాయినులకుఁ గొంతసేపు తాను స్వయముగాఁ జదువుచెప్పును. బాలికాపాఠశాలలకు నామె చేసిన నిబంధనలు బహుబాగున్నవి. బాలికల కెవరికిని దేహదండన చేయక, వారిని లాలించి, బుజ్జగించి, బహుమానముల యాశచూపి చదువు చెప్పవలెనని రఖుమాబాయిగారు నియమించిరి. దెబ్బలుకొట్టనిదే పిల్లలకుఁ జదువు రాదనినమాట రఖుమాబాయిగా రబద్ధము చేసిరి! పాఠశాలలయందుఁ జదువు పిల్లలయొక్కయు, చదువుచెప్పెడి యుపాధ్యాయినుల యొక్కయు, ఆచరణయు నీతియు స్తోత్రార్హముగా నుండవలయునని యామె యెల్లప్పుడును యత్నించుచుండును. దుర్నీతియే జీవనముగాఁ గలవేశ్యాంగనలును, కొందఱు నీతిమాలిన నీచజాతిస్త్రీలును, విద్యార్థివేతనము దొరకు నన్నయాశచే పాఠశాలలోఁ జదువుకొనుటకు వచ్చుచుండిరి. కాని వీరివలన నితరబాలికలు చెడుదురని, అవివాహిత లైనయెడల తండ్రివద్దినుండి యోగ్యతాపత్రిక, వివాహిత లైనయెడల పెనిమిటివద్దినుండి యోగ్యతాపత్రిక తెచ్చినఁగాని యెవరిని బాలికాపాఠశాలలోనికిఁ జేర్చుకొనవలదని రఖుమాబాయిగారు నియమించిరి. ఇట్లీమెచేతిక్రిందనున్న బాలికాపాఠశాలలలో నెల్లప్పుడును విద్యావృద్ధియు, నీతివృద్ధియు జరుగుచుండును! ఈపాఠశాలలలోని బాలికల సత్ప్రవర్తనయు, విద్యాకుశలతయు, అక్షరసౌందర్యమును, జూచి మనదేశములోని బాలిక లింతయోగ్యురాండ్రయిరి యని మనమున కత్యంతానందము కాక మానదు; వారి నింతవారిని జేసినరఖుమాబాయిగారి యెడలఁ బూజ్యభావము గలుగకపోదు.

ఉద్యోగసంబంధమున రఖుమాబాయిగారు చేయుపనులను ఇదివఱకు వర్ణించితిని. ఇఁక నింటియందలి యామె దినచర్యవిషయమయి కొంచెము వ్రాసెదను. ఈమెయొక్కయుద్యోగశీలతనుజూచి లోకులు మహాశ్చర్యమును బొందుదురు. ఈమె యెప్పుడును ఇంటివద్ద నూరక కూర్చుండియుండదు. ఎదాసర్వకాల మేదయినపని చేయుచుండును. ఈమెకు నైదుగురుఆఁడుపిల్లలును, నలుగురు మొగపిల్లలును గలరు. ఇంటిపరివారమును ఈమె స్వయముగాఁ బోషించుచుండును. ఇంట వంటలక్కలేదనియు,

ఆమెయే వంటఁ జేయుననియు వినుకనే వ్రాసియున్నాను. వంటలక్కలు తిన్నగా, రుచిగా, స్వచ్ఛముగా వంటచేయరనియు, వస్తువులను దొంగిలించి నాశము చేసెదరనియు వారితో తగవు చేయుచు నుండవలెననియు, కనుకనే మనమే వండుకొనిన మేలనియు నామె యభిప్రాయము. 'నేనేస్వయముగా వంటచేసికొననియెడల నాకు అన్నము రుచిగా నేయుండదు' అని ఆమె చెప్పును! ఇట్లు ఉద్యోగమునుండి రాఁగానే యింటిపనియుండును, ఇంటిపని అయినతోడనే ఉద్యోగమునందును రఖమాబాయిగారు నిమగ్నరాలయియుండుదురు. మధ్యాహ్నము కొంచెము విశ్రాంతికొఱకు నింటికి వచ్చినప్పుడును, ఆమెకు విశ్రాంతి దొరకదు ఉపాధ్యాయినులు, ఇతరసేవకులు మొదలయినవారు, సెలవు లడుగుకొనుటకు, జీతమెచ్చింపుమని యడుగుకొనుటకు, ఇతరమైన మొఱలు చెప్పుటకు, ఆవిశ్రాంతిసమయములోనే యామెవద్దికి వచ్చుచుండెదరు. వీరికి సెలవు లిచ్చి, వారిస్థలమున నింకొకరిని నియమించి, బందోబస్తు చేయుటకే విశ్రాంతికాల మంతయును సరిపోవును! ఈపనిగాక యింటిపనులును అనేకములుండును. చిన్నచిన్నపిల్లలను పెంచుట యెంతకష్టమో పిల్లలు గలమాతలకే వేద్యము. ఒకపిల్ల కావురుమన్న, రెండవపిల్ల బావురు మనును! నేఁడు వీనికి రోగమువచ్చిన, రేపువానికి రోగమువచ్చును! ఇటుల నత్యంతకష్టప్రద మయినను రఖమాబాయిగారు శిశుసంరక్షణ మత్యంతజాగ్రతతోఁ జేయుచుండును; వారికివిద్యాబుద్ధులు చెప్పుచుండును;వయోమానమును గుర్తెఱిఁగి వారివారికిఁ దగినవిద్య నేర్పుచుండును. ఈమెను చూచుటకు గ్రామములోని పెద్దమనుష్యులభార్యలుఁ పలువురు వచ్చెదరు. వారితో మాటలాడుటయందును, ఆమాటలలో స్త్రీవిద్య, బాలసంగోపనము మొదలయిన విషయములను గుఱించి యుపదేశముచేయుటయందును కొంతకాలము గడచును. ఇట్లీమెకాల మంతయు స్త్రీవిద్యాభివృద్ధిని జేయుటయందే వినియోగ మగుచుండును.

ఇతరులబాలికలకు విద్య చెప్పెడివిషయమై రఖమాబాయిగా రధికముగాఁ బరిశ్రమ పుచ్చుకొనియెద రని చెప్పినందువలనఁ దమకన్యల కెంతశ్రద్ధతో విద్య నేర్పెదరో చదువరులే యూహింపఁగలరు. ఈకుటుంబమువలన నీదేశమునందు స్త్రీవిద్యాభివృద్ధి కావలయునని యీశ్వరసంకేత ముండినందున కాఁబోలును, మొదటినాలుగుకానుపులకు నీమెకు ఆఁడుపిల్లలే కలిగిరి! ఈనలుగురుబాలికలకు సౌ. రఖమాబాయిగారు సద్విద్యయును నీతియుఁ గఱపినారు. వీరిలోఁ బెద్దవా రయిన సౌ. ద్వారకాబాయియు సౌ. కృష్ణాబాయియుఁ బ్రథమశాస్త్రపరీక్షయందుఁ గృతార్థురాండ్రయి, యిప్పుడు బొంబాయిలోని వైద్యవిద్యామందిరమునందు ఎల్. ఎమ్. అండుఎస్. అను వైద్యపరీక్షకుఁ జదువుచున్నారు. ఈపాఠశాలయందు వీరుఅందరికంటెఁ బ్రథములుగానే యుందురు. కొన్ని

దినములక్రిందట శారీరశాస్త్రమునందు జరిగినపరీక్షలో సౌ. ద్వారకాబాయిగారు మొదటినంబరును సంపాదించెనని వినుచున్నాము. ౧౮౯౫వ సంవత్సరమున పూనా పట్టణమునందు దేశీయమహాసభ జరిగినప్పుడు, ఈయక్కచెల్లెండ్రు కోలాపూరుపట్టణమునుండి ప్రతినిధులుగా నామహాసభకు వచ్చియుండిరి. వీ రెల్లప్పుడు తమ యాచరణమునందుఁ దల్లినే యనుసరించెదరు. మూడవ నాల్గవ కన్నియలైన సౌ. యమునాబాయియు, సౌ. అహల్యాబాయియు పూనాపట్టణములోని ఫీమేల్ హైస్కూలులో (స్త్రీలకు ఉన్నతవిద్య నేర్పుటకు పూనాయందు స్థాపింపఁబడిన పాఠశాలయందు) చదువుకొనుచున్నారు. కొన్నిరోజులక్రిందటఁ జిన్నకొమార్తె గణితములోని పరీక్షలో మొదటినంబరు సంపాదించెనఁట! ఇదే ప్రకారము చిన్నచిన్న పిల్లల విద్యను గురించి సౌ. రమాబాయిగారు శ్రద్ధ వహించి, వారికిఁ జిన్నప్పటినుండియు సుగుణములను ఉగ్గు ద్రాగించుచుండును. పిల్లలకు, పెనిమిటికి, తనకుఁ గావలసిన బట్టలన్నియు నీమె స్వయముగా నింట నేకుట్టును. ఎండకాలపు సెలవులలోఁ బిల్లలందఱును ఇంటికి వచ్చినప్పుడు, సంవత్సరమువఱకుఁ గుటుంబమునకు సరిపోవు నన్ని బట్టలఁ, వారిసహాయముచేఁ గుట్టియుంచును. ఇంటిపను లన్నియుఁ జేసి వేళ దొరకినయెడల వృత్తాంతపత్రములను, మాసపత్రములను, నూతనగ్రంథములను చదువుచుండును. ప్రతిదినము క్రొత్త దేమయినచదువనియెడల నామెమనసు వికాసముగా నే యుండదఁట! ఈమె వంట చేయుచున్నపుడును, ఇతరమైనపనులు చేయుచున్నపుడును, డాక్టరు కృష్ణాజిగారు లేక యామెపుత్రపుత్రికలలో నెవరయిన, ఈమెకు సద్గ్రంథ మే దయిన చదివి వినిపించెదరు. ఇట్టియద్వితీయగృహిణీలలామ, యొకక్షణమయినను వ్యర్థపుచ్చక స్వపరజ్ఞానాభివృద్ధిఁ జేయుచుండును.

జ్ఞానార్జనము చేసిన స్త్రీలు గృహకృత్యములను జేయ రనియు, శిశుపోషణము చేయ రనియు, మగవారికి సాఁదువారిపనులు చేయవలసివచ్చు ననియు స్త్రీవిద్యానిందకులు చెప్పుదురు. కాని యీమాట లన్నియు మత్సరజన్యములే కాని, సత్యములు కావని సౌ. రమాబాయిగారిప్రవర్తనము వేయినోళ్ళ చెప్పుచున్నది. ఇట్టిదురాక్షేపములు చేయువారు, ఈసంసారములోని సంగతు లన్నియు మనవేచ్ఛప్రకారమే నడుచుననియు, వానిని నడుపుటయందు ఈశ్వరనియామక మేమియు లేదనియుఁ దలఁచెదరు గాఁబోలును. ఇప్పుడు జగత్తులోని స్త్రీలందఱును తమతమపిల్లలను సంరక్షించుకొనుచున్నందునకుఁ గారణము వారికి భారతభాగవతములు చదువుట రాకపోవుటయేయని వీరి తాత్పర్యమా యేమి? అందఱు స్త్రీలకు భారతభాగవతములు చదువుట వచ్చినయెడల జనవృద్ధి నేటితో నాగిపోవును గాఁబోలును! స్త్రీలు తమపిల్లలను ప్రేమించుటకుఁ బెద్ద

వారిని జేయుటకు వారియజ్ఞానము కారణముగాక, ఈశ్వరుఁడు వారియం దుంచిన నైసర్గిక పుత్రవాత్సల్యమే నిజమయినకారణమని చెప్పవలయును. ఈవాత్సల్యముపశువులయందుఁ బక్షులయందు క్రిమికీటకాదులయందు, పురుషులయందు, స్త్రీలయందు, విద్య నేర్చినవారియందు, విద్య నేరనివారియందు, అందరియందును ఉండును. ఇట్లు విశ్వవ్యాపకమైనయీవాత్సల్యము విద్య నేర్చుకొనినస్త్రీలయం దుండ దనుకొనుటకు మాత్సర్యము తప్ప రెండవకారణము లేదు. ఇంతియకాదు. విద్యావతులు, విద్యలేనిస్త్రీలవలెఁ దమపిల్లలను, ఎండకు ఎండినట్లును వానకు తడిసినట్లును ఉంచక, వారిపోషణయందును ఔషధోపచారములందును, విద్యాబుద్ధులయందును విశేషదక్షులైయుందురని శ్రీ. రఖమాభాయిగారిచరిత్రమువలనఁ దెలియవచ్చుచున్నది. విద్య నేర్చినందువలన లలనలు ఇంటిపనులయం దలక్ష్యము చేయుదురన్నమాటయు నమ్మఁదగినది కాదు. ఇప్పుడు సంసారము చక్కఁగాఁ జేయుచుండరీమణులకుఁ జదువుటయు, లెక్క వేయుటయు, రానందువలననే వారు సంసారమునందు శ్రద్ధగలిగి యున్నారనియు, లేనియెడల వారు సంసారమును నాశము చేసియుందురనియు, చెప్పుట యెంతహాస్యాస్పదము? 'సతీహితబోధిని' 'గృహనిర్వాహకత్వము' 'స్త్రీధర్మరత్నభాండాగారము' 'కుమారీశతకము' 'మానినీశతకము' మొద లయినగ్రంథములను చదివినందువలనను, ఇంటివెచ్చముల లెక్కలు వేయుట నేర్చుకొనినందువలనను, స్త్రీలు గృహకార్యములందు అధికతత్పరత వహించెదరో లేక తత్పరత వహించకపోవుదురో సారాసారవిచారము గలచదువరులే యోచించఁగలరు. అపాత్రదానము, చిఱుతిండి, చూచుటకు రమ్యముగానుండి గవ్వకయినఁ గొఱకాని యనత్యపునగలు కొనుట, లెక్క వేయుట రానందువలన సేవకుల మోసము కనుఁగొనలేక ధనమును పోఁగొట్టుకొనుట, ఆయవ్యయములు ఎంతెంతయని చూచుటకు చేతఁగానందున లాభమునకంటె నధికముగా వ్యయపఱచుట, మొదలయిన యజ్ఞానజన్యదోషములన్నియు స్త్రీవిద్యవలనఁబోయి, స్త్రీలు సంసారసుఖమును వృద్ధి చేయుదురుగాని యెంతమాత్రమును సుఖహానిచేయఁజాలరు.

ఇంటియందు స్వచ్ఛత యుంచుటయందును, స్నానపానాదులయందు దేహారోగ్యమున కనుకూలముగా నడచుకొనుటయందును భోజనవిషయము మితముగా నుండుటయందును రఖమాబాయిగారు బహుదక్షురా లయియుండును. ఇందువలననే వీరియింట రోగములు చాల అరుదుగా ప్రవేశించును. శ్రీ. రఖమాబాయిగా రన్న వ్యాధి అన్నమాటయే యెఱుఁగదని చెప్పెదరు. తనపిల్లలను పాఠశాలలోనిపిల్లలను స్వచ్ఛముగానుంచి వారికి స్వచ్ఛతయొక్క యావశ్యకము బోధించుచుండును. స్త్రీవిద్యను గురించియు, పురుషవిద్యను గురించియు, ఈమె చాల విచారము చేసియున్నది.

పెద్దన రస మనుభవించుట కతనికి కల్పవృక్షమున కున్నయారోపితశక్తి గాని తదితరపురాణగాథలం గాని పాయ మక్కఱలేదు. కనక (బంగారు) వల్లులవంటి శబ్దములుగాని, 'భూరిభూరి' వంటి శబ్దచిత్రములుగాని, శ్లేషలుగాని, యతని కుపబలముగ నుండ నక్కఱలేదనుటకు స్వభావసౌందర్యము (Natural beauty) చే ఝడితి స్ఫురణఁజేయు పెద్దన వర్ణనయు, నారోపితవిలాసము (Artificial beauty) చేత ద్రవిడప్రాణాయామముగ సంక్లేశితరూపమును స్ఫురింపఁ జేయు భట్టుమూర్తివర్ణనయును, దృష్టాంతముగ నుండును. 'వల్లీమతల్లి లావణ్యసర్వస్వంబు విమలాంగరేఖ నావిర్భవింప' నని యాఱవ యాశ్వాసమునఁ బెద్దనార్యుఁడును, వర్ణములను నిట్టివస్తుజాలముచేత, స్త్రీరూప మేర్పడెనని, వర్ణించి యుండుటఁ జూచి భట్టుమూర్తి యిట్టివర్ణనము, తనకావ్యమునం దేల లేకుండవలెనని, దీనిఁ గల్పించెనేమొగాని, 'వనదేవత' మూర్తి భవించెనని, కథానుగుణముగఁ దెలుపవలసి వచ్చుటచేత, నట్టిసందర్భమునకు మనుచరిత్రవర్ణనము సమర్థముగనే యున్నది.

నవరసములు.—మఱియు మనుచరిత్ర నవరసముల కాటపట్టుగ నున్నది. వసుచరిత్ర యేకరసప్రధానము. వసుచరిత్రయంతటి పెద్దకావ్యము నేకరసాస్పదముఁ గావించుటచేత కావ్యానుభవము పూర్తిగ నిందుఁ గల్గదు. విస్తరినిండఁ బంచదార కుప్పవోసి తినుమను పెడల, వెంతటిరుచ్య మయ్యును, వెంగము మొత్తునట్లు, నవరసము లాయాసందర్భమునఁ జవి చూపినఁగాని, కావ్యము నిండురుచిని గల్గింపదు. ఈయభిరుచిని కనిపెట్టియె, పెద్దన, నవరసభావానుగుంఫనమునకుం దగిన కథాకల్పనము చేసికొని, యాయారసము లందందు సెనటఁ బుట్టించకుండునట్లు, చూపినాఁడు:—

ఉ. నిక్కము దాఁప నేల ధరణీసురనందన యింక నీపయిం
జిక్కె మనంబు నాకు నను జిత్తజుబారికి నప్పగించెదో
చొక్కి మరందమద్యముల చూఱలఁ బాటలువాడు తేంట్లసాం
పెక్కిన యల్లపూవుపొదరిండ్లను గౌఁగిటఁ గాదరించెదో!

అని స్త్రీస్వభావోచితమగు బెట్టుసరియంతయు విడిచి, వరూధిని తనమేను సర్వాంగసుందరుఁడగు ప్రవరునకు సమర్పించుకొను పట్టునను

ఉ. "ఎన్ని భవంబులన్ గలుగు నిక్షుశరాసనసాయకవ్యథా
ఖిన్నత వాడి బత్తులయి కేలఁ గపోలము లాఁది చూపులన్
విన్నదనంబు దోఁపఁ గను వేఁదురునట్టి బయిగాలి సోఁకినన్
వెన్నవలెం గరంగు నవలేఁజెలులం గౌఁగిటఁ జేర్చుభాగ్యముల్"

అని శృంగారానుభవము నుగ్గడించి వరూథిని ఛాందసుఁడగు ప్రవరాఖ్యు నుత్సహించు సందర్భమునను, శృంగారరసమును;

"గూనిపీఁకు లదర గొణిగి తిట్టుచు జేరు। గఱచినట్టి కుక్కగండ్లనంగ"—

"మూతి వరప వీసముల బోయుముదుసళ్లు" పంటివలలు మోసి పఱచిరపుడు.—

అని వర్ణించునప్పుడును,— "దూది రాశిగాఁ జేసినరీతి నున్న దూకశీర్ణము నింగని"—
"ఇతనివదనకుహర మెద్ది నేత్రద్వయం బెద్ది కర్ణయుగళ మెద్ది యనుచు, బూచివోలెనున్న వాచంయముని" బట్టి, కన్యకలు పొడిచిరని చెప్పునప్పుడును హాస్యరసమును;

"కరాచూరిని మెడదెగి, యుటజాగారంబునఁ బడిన మూఁడుకాళ్ల ముసలికిన్"—
"అగ్ని యిచ్చియుఁ కట' యాబాల్యముగ నన్నుఁ। జెనిచెఁ దల్లి వైచిచనినపిదపఁ। దాన తల్లిమాఱునై సెమ్మినట్టిమ। జనకుఁ డీర్ఘ నేటి మనికియనుచు"—నను పట్లను, "నను నిమిషంబుగానకయున్న నూరెల్ల వెదయుము జనకుఁ డెంతడలునొక్కొ"—యను చోట్లను, శోకకరుణారసములును;

స్వరోచికర ముక్తపావక బాణఘాతంబున రక్కసిరూపమునుండి దివ్యతేజోమయుంబగు గంధర్వమూర్తి వెలువడి తాపసునికి నమస్కరించుట (మేనమామ)యగుటఁ దెలుపునప్పు డద్భుతరసమును;

"మేనమెదడు గండుఁబొరొంపి మెత్తినాఁడు"—మొదలగు లక్షణముల చేత రక్కసిరూపమును వర్ణించుచో బీభత్సరసమును;

"క్రుద్ధుఁడై గోత్రాచలంబుల్ గులగుల లయిపోన్"—అని స్వరోచి బాల్యచేష్టలు మనకన్నులకుఁ గట్టినట్లు వర్ణించునపుడు వీరరసమును;

"అరయ నిట్టి రోఁతలకు నాలయముల్ జలజాక్షు లేటికిన్। విరలతోడి సంగమిఁక వీడెద నంచుఁ దలంచి"—స్వరోచితుడకు విరక్తిమార్గ మవలంబించుపట్ల శాంతరసమును;

పెద్దనార్యుఁడిట్లు నవరసముల నందందుఁ జొనిపి కావ్యరసానుభవమును నమగ్రముగఁ జదువరులకు నలరించుచున్నాఁడు. ఏరసముఁ బుట్టింపఁ దలఁచిన నా రసము చదువరుల కడరించునదువున పెద్దన శైలి రచన చేసియున్నాఁడు. శ్లేషైక తానఁ డగుటచే బట్టుమూర్తి కియ్యది నమగ్రముగఁ జేపడినదని చెప్పవలనుపడదు:-
"తిమిరంబుపయనుగుబ్బలకొమరాలవు నీకుఁ దగిన కోవాళ్లమహీన్ సెమకినగరాద—" యని తపసికి శృంగారరసము వెక్కసమగుటఁ దెలుపునపుడును; "అట్టిరొద నమ్ము ప్రేక్షణంబట్టి సఖిజనము వెడఁగుపట్టీ తగనే। యిట్టిలెగు వనుచుఁ జెక్కులఁ। దొట్టినకన్నీరు వోవఁదుడుచుచు" నని మోహవివశయగు నంగన నుపలాలించుచు, మరియుఁ, నామె తెలఁగుఁ దాచి "పూఁతపసిండివంటి వలపుం బచరించుకులంపుఁగేలికిన్। కేఁత

గదమ్మ" యనియు "నిట్టి కనువేదురుపిల్లనటమ్మ యింతికిన్" అనియు, స్త్రీ జనోచిత చేష్టా లక్షణములచేత చెలులామెను మందలించుట వర్ణించునప్పుడును స్వాభావికరస మెట్లు పుట్టుచున్నది!! ఇట్టి రసము లుప్పతిలుటకుం బ్రతిబంధకబంధురమని తేట పఱచుటకు మరియు వసుచరిత్రకవిత్వమునుండి కొన్ని ప్రయోగములం జేర్కొనెదను:—

"మెఱుంగొప్పు నెఱిగొప్పు నెఱగప్పు తిఱిగప్పు!" —"అతికాంత సలకాంత లతికాంత రవికాంత రతికాంత రజతకాంత సుమకాంత;" "మానకేంద్రులుగాని మానకేంద్రులుగారు పోల్కి నయాభోగభోగకలన" మున్నగు కేవలశబ్దప్రయోగముచే నిట్టి రసములు కలుగునా? "వలుదగుబ్బలు ప్రసేవకవృత్తిం దగుగుబ్బకాయల కపరంజి చాయ లొసంగ"—"మున్నవలోటి నేటిముని మాపు మహేంద్రభుజిష్యవచ్చి"—మున్నగుచోట్ల, 'ప్రసేవకవృత్తి' 'భుజిష్య' మొదలగు సాంకేతికములును గాఢములు నగుపదములు వడువవచ్చి, యర్థసౌలభ్యమును చిక్కుపఱచుచు, కుత్తికంటులో నన్నికంటిరాయిం దాపినట్లును పానకములో పుల్లలు చిక్కువడినట్లును దోపించు పద ప్రయోగములు వసుచరిత్రలో నెన్నియున్నవి కావు? వసుచరిత్రనిండ నప్రకృతశ్లేషలు మెండుగం గలవు. ప్రకృతమున కథాకల్పనమున కుపయోగించుటకుంగాను, అచైతన్యములగు నదీపర్వతములందు మనుష్యత్వము దోపించు శబ్దశ్లేష యద్భుతావహముగా నుండును. కాని యట్టి ప్రయోజన మేమియునులేక, ప్రతిశబ్దమును శ్లేషించుచు వచ్చినయెడల, కవికిం గల శ్లేషపాండిత్యమె తెలుపును గాని క్లిష్టార్థసమన్వయ మిట్టి యెడల ననివార్య మగుటచే, నిందు కావ్యరసములు పుట్టవు:—"వరగుణజాలసంవనన సామగ్రితో"—వన్న పద్యములోం జాడుండు—'వనచరాళి! నిస్వనంబులు రేచి, నిగుడు గాతిర నేత్ర శంబరంబులుపాడు శరధకండళకములు; దూలెడుచిత్రకాయలీలలు'— మొదలుగవర్ణనములో 'శరధ'— శబ్దమును, శర=తెల్లుయొక్క 'ధ'=కాంతి, యని మొదలుగ, పదములను విఱచుటలోను; "మదమరాళికినదంభస్థితి యొడివోదు ముఖ రాగమునుగళంబునువిసంబు"—అనుచోట బిసమను ప్రసిద్ధార్థపదమును 'బిసమ' ని సంప్రతించుకొనుటలోను;—"అలయుత్రాతంబులవనశూన్యము లయ్యె" ననుచోట 'వన మనంగా నుదకము, వనముగానిది అవనము, అవనశూన్యము తిరిగి వనము, అనంగా వనయుక్తము, అనంగా జలయుక్తము, లాయెనని ద్రవిడప్రాణాయామముగా 'నీము క్కెది చూపుమన మెడవైపునుండి కుడిచెయ్యి త్రిప్పి చూపినట్లు' క్లిష్టముగ నన్వయము చెప్పకొను పట్లను, 'సాలావలులు దాంటి యేలాలతావారబాలాతతిపరాగపటము లాడ్చె' 'అచటి సానులు రత్నరుచిరంబు లనసేల వానివంశము తెల్ల నీనుమణులు'— అని శబ్దముల శ్లేషించుకొనుచుం బోవుచోటులను నిజ మయినరసము లుప్పతిలునా!

వసుచరిత్రలో కొన్నియెడల కేవలశబ్దాడంబరము దప్ప నర్థవిశేష మంతగ నుండదు—పూగావళీపాళీ వాసిత మైనకోనగని యాబల్గోనలో గానలో......కేళీధామముఁ గంటి భూరమణ యాకేళీనివాసంబునకు—మొదలగుతావుల నర్థవిచారము చేసి చూడుఁడు.

రసాభాసము—నాయికానాయకులకు పరస్పరానురాగము వర్ణించుటచేత శృంగారరసము పుట్టును. ఇందొక్కరికిమాత్రమే మోహము న్నగల నగుటయు, రెండవవారికిం దమకయు లేకుండుటయు, మీఁదుమిక్కిలి యిట్టియెడఁ బరస్పరసంగము వర్ణించుటయు, శృంగారరసాభాస మనిపించుకొనును. ఇట్టిరసాభాసవర్ణనము శుక్తిమతీకోలాహలులయెడ వసుచరిత్రయందుఁ బూర్ణముగ నున్నది -అనురాగమునకు ఏకస్థానవ్యాప్తి కేవలము రసాభాసము కానేరదు. ఇది మనుచరిత్రయందును గలదు. వరూధినిమాత్రమే ప్రవరునందు ప్రేమచేత పరితపించుటయు, ప్రవరునకు వరూధినియందు మోహము పుట్టకుండుటయు మనుచరిత్రయం దెక్కువసరసముగ వర్ణింపఁబడియున్నది. ఇంతమాత్రముచేత నిది రసాభాసము కాదు. రావణునకు సీతయందు మోహావేశమును వర్ణించుటయు, సీతకు వానియందు మోహావేశ మంకురింప కుండుటయు, రామాయణాదిమహాకావ్యములందుండుటఁ జేసి, మనుచరిత్రలో వరూధినీప్రవరుల శృంగారమున నేకస్థానవ్యాప్తిని వర్ణించుట, యుత్తమకావ్యలక్షణమునకు లోపము గల్గుచుండలేదు. ఈయంశమున మనువసుచరిత్రలకు తారతమ్య మేమనఁగా, పెద్దనార్యునిమార్గ మవలంబించి భట్టుమూర్తి తనకథాకల్పనమున, కథావృత్తముఁ (Plot) బన్నుటలో శృంగారరసమున నేకస్థానవ్యాప్తిని కల్గించినాఁడు. అనఁగా వరూధినీప్రవరాఖ్యులలో నొకరికిమాత్రమే ప్రేమ యుండినట్లు, శుక్తిమతీకోలాహలులలోఁగూడ కోలాహలునకుమాత్రమే ప్రేమయుండి తమకపడునట్లును, శుక్తిమతి యాతనితమకమును నివారించుచు వచ్చునట్లును భట్టుమూర్తి వర్ణించినాఁడు. ఇంతవఱకు సరసముగనె యున్నది. ఇఁక విశేష మేమనఁగా పెద్దనార్యునిమించి భట్టుమూర్తి, రసాభాసమున కెల్లపూర్ణావస్థ యగు బలాత్కారసంభోగమును వర్ణించినాఁడు. శుక్తిమతి "సకలక్ష్మాభృత్యదేశాళిఁ గాంచి తపస్యార్తిమెయిం గృశించి, వనరాశిం జెందుమాకోంట్ల నుద్ధతిచేఁ గ్రమ్మఁగ నేల!" యని దిగులొందిపల్కుచుండఁ గోలాహలపర్వతము తనమదనావస్థయె తాను చూచుకొనుచు "సుట్టునం బట్టరానితమకంబున దానిం బట్టి బలాత్కారంబున సంభోగించినాఁడఁట! ఇందు కొంకపాకుగ తవశ్లేషప్రజ్ఞచే శుక్తిమతియందు ఆగతనం బొకటి, కవి యారోపించుచున్నాఁడుగాని, యిందు రేఫఱకారముల కభేదము చెప్పుటచేతను తన పూర్వవర్ణనలంబట్టి శుక్తిమతీవర్ణనమున నిట్టిగుణంబు లేకుండుటచేతను, ఇందొక సరసత

గలుగుచుండ లేదు. ఇట్లు బలాత్కరించుటచే ధీరోదాత్తాంశమున నెలఁగెత్తి శుక్తిమతి యేడ్చె నని వర్ణించుట రసాభాసమును పూర్తి చేయుచున్నది. అనురాగహీనమయినచో సంభోగించుటకంటె నవరాగయుక్త మయినతావున మరణమందుట యెక్కువసరసమని కవులువర్ణించుటగలదు. వీఁడుమిక్కిలిశుక్తిమతినిట్లు బలాత్కరించిన చెఱుపు నేరమున(Rape)కుఁగాను కోలాహలుఁడు రాజదండనమును బొందినట్లుకూడవర్ణింపఁబడియున్నది. కోలాహలుఁడు "పోటనబంతిమీటుగ తిభూవరుఁడంఘ్రినఖాంచలంబునన్ మీటి" స్వయముగఁ దన్ను శిక్షించినందుకు ఫలముగ "మొక్కల్ వోయిన చొక్కమొక్కగమితో మూర్ఛాలసత్వంబుతో" స్రుక్కుచునుండెఁగూడ, నిట్టి బలాత్కారసంసర్గమున జనించిన "తినాథవసంపద"కు ముదమందెననియు, శుక్తిమతికి, తన "నెయ్యపుఁదొయ్యలి" యని గొనియాడెననియు, కవి సూచించెడును. "అయ్యెడ శీతశైలతనయాగ్రణి" యని యుండుటచేత ప్రాసకోస మాసించి "నెయ్యపుఁదొయ్యలి" యని బట్టుమూర్తి వ్రాసియుండెనే కాని తన కింత రాజాపమానమును, దెచ్చిపెట్టిన "జాఁగ," వానికి "నెయ్యపుఁదొయ్యలి" యెట్లగును? ఇది పరస్పరవిరుద్ధ వర్ణనముగఁ జూపట్టు: రాజుచేఁ దన్నుఁబడియు కోలాహలుఁడు "అయ్యొటికే! గ్రుక్కిల్ మ్రింగుచునుండె" ననుట కనుగానని కాముకలక్షణమే యగును. ఇది యిట్లుండనిండు. అనురాగహీన మైనచోఁ గూటమి వర్ణించుట రసాభాసమగుటనె పెద్దన వరూధినీప్రవరాఖ్యలం గలపక "బలవానింద్రియగ్రామో విద్వాంసమపకర్షతి" యున్నట్లు, ఐహికేచ్ఛలందు మనస్సు మిక్కిలిఁ జొప్పక, యాముష్మికమునె యాసించి, యేకపత్నీవ్రతులై దినములఁగడిపెడు సత్కర్మదీక్షితుల కెంతటి మనస్స్థైర్య ముండునో, సూచించుటకుమాత్రమె వీరికథను హృద్యముగఁ బెంపుచేసి చెప్పియున్నాఁడు. మరియు వరూధినీప్రవరులకు నడిచినశృంగారము కనికరమున కాకరముగ నున్నది. శుక్తిమతీకోలాహలులరసాభాసవర్ణన మున్నదో జుగుప్సాకరముగ నున్నది—ఈసందర్భమున, స్త్రీ తనవలపును బురుషునకు వెలిఁబుచ్చుటకంటె, మనుచరిత్రయందు కోలాహలుఁ డనుచువచ్చిన—"చొక్కపుఁ జక్కని గుబ్బలాడి! మేల్దప్పక నంతరంగమునఁ దాఁచి నన్నుఁ, నదీనుఁజేయకే" మొదలుగఁ బురుషుఁడే తన కక్కుఱితిని మొదటబయలఁబెట్టుట, స్వభావానుగుణముగ నుండును. కాని మనుచరిత్రయందు వరూధిని—"ఏలర యీచలంబుడిగి రేలర! బాలరసాలమాలతీజాలములో"—మొదలుగ స్త్రీజనస్వభావ మగు బెట్టుసరి విడిచి, బయలఁబడుటకూడ పెద్దనవర్ణనకు స్వభావానుగుణముగనె యున్నది. "నవవిలుతుండు ప్రొంబు మివకులావత్రించుపని వెన్నలోడఁ బెట్టినది" గ నుండు (దేవ) వేశ్యజాతివరూధినికి "సలజ్జాగణికానష్ట నిర్లజ్జకులాం

గనా" యను న్యాయముంబట్టి, లజ్జవిడిచి వలపు బయలుపెట్టుట తజ్జాతిలక్షణమునకు తగియేయున్నది—ఇంకను గథాకల్పనముం బరిశీలించిచూచి యుభయకావ్యములం దేది లోకానుభవమునకు స్వభావమునకు, నెక్కువ దగియుండి నీతిబోధకముగ నుండునో విచారింతము.

నాటకసంప్రదాయములు —దృశ్యశ్రవ్యకావ్యములరెండిటి సరసతయు నొక్కచో నిమిడియుండునట్లు నాటకసంప్రదాయములఁగూడ పెద్దన ప్రబంధరూపమునఁ జొన్పియున్నాఁడు. ఇతని మార్గమవలంబించి యితరప్రబంధకవులు వీనిని విస్తరించియున్నారు. నాటకములోఁ బలుపాత్రలను దెచ్చి వారియుక్తిప్రత్యుక్తులచేత, తద్గుణకథనముఁ జేసి, లోకమునకుఁగొండొకనీతియు, లోకానుభవమును, దెలుపునట్లే పెద్దనార్యుఁడునుఁగొండొక పురాణగాథను మార్కండేయపురాణమునుండిగొని, లోకానుభవమునకుందగియుండునట్లుపాత్రవర్గము ననుసంధించి, వారిమనోభవచేష్టావిశేషములను వర్ణించినాఁడు. పెద్దనవలెనే, దూతికలు, చెలికత్తెలు, యుక్తిప్రత్యుక్తిధోరణులు, నాయికానాయకభేదవర్ణనలు, సూచ్యార్థసూచనలు, మొదలగువానికిఁదోడు విదూషకచేష్టలు, చిత్రఫలకవృత్తాంతములు, మున్నగునవి మఱికొన్నిచేర్చి భట్టుమూర్తి నాటకసంప్రదాయములు మిక్కిలి సరసముగ వర్ణించియున్నాఁడు. మనుచరిత్రలోని "వానిచక్కఁదనము వైరాగ్యమునఁ జేసి। కాంక్షసేయు జారకామినులకు। భోగభాగ్యమయ్యెఁ బూచినసంపంగి । పొలుపు మధుకరాంగనలకుఁబోలె"—ననువర్ణనము, ముందీతని ప్రయోగమున కాసించు వరూథిని వ్యర్థమనోరథురాలగుటను సూచ్యార్థసూచనము సేయుచున్నది. వసుచరిత్రలోని—"చిత్ర। ఫలకమీక్షించు నాసార్వభౌముఁ గంటి"—ననునవి నాటకములలోని చిత్రఫలకవృత్తాంతముఁ దలపించుచున్నది. మఱియుఁ దామరకర్ణికయందు కస్తూరిచే మన్మథమూర్తిని లిఖించి, "—యతని వామాంకమున రతి నావహించి। ప్రేమల నడురాజబుతురాజఁ గీలుకొల్పి,"—"లోకత్రియీజయోత్సేకంబుఁ దెల్ప నీపడగ నారాయణప్రథమమూర్తి"—యని యాతని నభినందించుట నాటకములలోఁ గన్నులకుఁ గట్టినట్లు శృంగారమును బోధమించుచున్నది. మఱియు రామభూషణుని—

కలికియు నానృపాలకునిఁ గ్రమ్మఱఁజూచుచు నేగ నేర్పుతో
నలఘుపదాంగదధ్వనికి నంచలు మూగిన నిల్చి నెయ్యపుం
జెలువలఁ గూడఁ బిల్చుగతిఁ జిల్కకుఁ జార్వలతాంచలంబులన్
ఫలముఁ దెమల్చురీతి నళిపఙ్క్తికి మోము మలంచు నైవడిన్—

అని, గిరికరాజాను మరలిమరలిచూచుచుఁ, బోవుటకు నెపము గల్పించుకొనుట, దుష్యంతుని జూచుచు శకుంతల మరలిపోవుటను, దలపించుచు మనోహరముగనున్నది.

కథాకల్పనము, పాత్రగుణవిలసనము:— పెద్దనార్యుఁ డత్యభిమానముతో ప్రాథమికముగ వర్ణించినది ప్రవరాఖ్యుని. పెద్దనార్యుఁడును శుద్ధశ్రోత్రియుఁడుగావున, తనశ్రోత్రియధర్మముల నీపాత్రరూపమునఁ జక్కఁగ వెలయించినాఁడు. పార్వతీపరమేశ్వరులవలె తల్లిదండ్రు లిల్లుదిద్దుకొనుచుండ జీవత్పితృకుఁడై బాల్యమునందే ప్రవరుఁడు బహుకర్మఠుఁడును, నైష్ఠికుఁడునై, కాలముఁ బుచ్చుచుండును. నిత్యము నుషఃకాలమున వామనస్తుతిపరత్వమున నిద్ర లేచి పోయి, వరుణానదియందు నిత్యస్నాతయయి, నిత్యకర్మానుష్ఠానము నెఱవేర్చికొని, 'యుతికిన మడుఁగుదోవతులు గొంచు' శిష్యులు వెంటనడిచి, వచ్చుచుండ దారివారు లేవకయున్న నీతఁ డిలు సేరుచుండును. ఈతనికి 'మాన్యక్షేత్రముల్ పెక్కుచందాలం బండు' ను పాడిపంటలొకప్పుడు నింటఁ దఱుఁగకుండుటం జేసి యాయాచితవృత్తిని, సంతుష్టిగలిగి జీవనము సేయుచుండును. 'అనుకూలగతి' నీతని 'మనసులో మెలఁగెడు' నీతనికుటుంబిని హిందూసుందరీసనాతనధర్మములం బ్రోలుమాలక

"వండ నలయదు వేవురు వచ్చిరేని । నన్నపూర్ణకు నుద్దియౌ నతిథిగృహిణి
నతిథు లేతేర నడికిరేయైనఁ బెట్టు । వలయుభోజ్యంబు లింట నవ్వారిగాఁగ"

అని పొగడొందుచుండును. మఱియు నిట్టియాతని నడవడికకు శోభగల్గున ట్లీతఁడు—"మకరాంకశశాంకమనోజ్ఞమూర్తి, భాషాపరశేషభోగి వివిధాధ్వరనిర్మలధర్మకర్మదీక్షాపరతంత్రుఁ డంబురుహాగర్భకులాభరణం బనారతాధ్యయనతత్పరుండు' నై వన్నె కెక్కియుండెను. మఱియు బాల్యమిట్టి నైష్ఠికవృత్తియం జెడతెగక మనస్సు నభ్యాసపెట్టువాఁ డరిషడ్వర్గముం జయింపఁ గలుగు మహావీరుఁ డగునని యాతని పురోవృత్తాంతము బలముగ చాటుచున్నది— ఆకథ సంగ్రహముగ సూచించెదను:— ఇతనిచే నతిథిపూజలం గాంచినసిద్ధుఁ డిది యుదితుని చెప్పక తనయడుగులకుఁ బూసిన పసరుమహిమచేత హిమాలయాగ్రమున వ్రాలి యందలివింతల కచ్చెరు వందుచుండ నందలి మంచునీరు సోఁకుటచే నా పసరు దొలఁగి యాతఁ డింటికిఁ బోవ కాలెగయకున్న నా పర్వత ప్రాంతములంబడి త్రోవగానక—'బుద్ధిజాడ్యజనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్' అని తన్ను నిందించుకొనుచు, 'నను వినిమయంబుగా నకయున్న నూరెల్ల నరయుమజ్జనకుఁ డెంతడలునొక్కొ' యని యాలాపించుచు, పరిభ్రమించుచుండ, యాతఁడు 'గంధర్వయక్షగానఘూర్ణిత మగు నొక్కకోన' గనుఁగొనియెను. అకోనయొక్క మనోహరత కచ్చెరువందుచు, ముందుకు నడుచునప్పుడు—అతనికి "మృగమదసౌరభవిభవద్విగుణితఘనసారసాంద్రవీటీగంధస్ఫగితేతర పరిమళమై మగువ పొలుపుఁ దెలుపు నొక్కమారుత" మొలసెను. అయినను, శుద్ధశ్రోత్రియుఁడై వేశ్యవాసనయెట్టిదో, యెన్నఁ డెఱుఁగని ప్రవరున కీతాంబూలపుపాళ్ళవాసన, మగువపొలుపు నెట్లు దెలెపెనో

యని సంశయము పొడమెడు: విద్యాధరకేళిభోగి యగుట వారిం దెలుంగని సంప్రదాయములం జేకపోవచ్చును. ఇంక నిట వరూథినీప్రవరులకు నడిచిన సరసచర్య వారల హృదయసారములస్వభావమున కెంతయుం దగియుండునట్లు కవిచే రసవత్తమముగ వర్ణింపంబడియున్నది—అద్భుతముగ నొంటరిపాటున సౌందర్యరాశి యగు వేలుపుజవ్వని తనకన్నులం బడినప్పుడు విప్రవరుం డగు నాప్రవరుండు తత్తఱపాటు నంది 'ఎవ్వతె వీవు? భీతహరిణేక్షణ! యొంటిఁ జరించెదోటలే కివ్వనభూమి'' నని నిర్జనారణ్యమునం దామె యొంటరిపాటునకు జాలి దలంచుచున్నాఁడు; ఇట్టి విజనస్థలమునందు నిండు జవ్వనిని చూచినప్పుడు దాని 'భీతహరిణేక్షణత్వ' మె యాతనికిఁ దోఁచినది గాని కాముకజనోచిత మగు మఱియొకవికార మాతనికిఁ గలుగలేదు. మఱియు నామె తనయెడ శంకింపం బనిలేదని తెలుపుటకు 'భూసురుఁడ! నేఁ బ్రవరాఖ్యుడఁ; ద్రోవ తప్పితిఁ గ్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుఁ దెంచి' యని నిష్కపట్యముగ, మాయావిహీనముగు తన వృత్తాంతము ముందుగ నామెకుఁ జెప్పికొనుచున్నాఁడు. కపటవేషధారియగు ప్రవరరూపగంధర్వునకును, నిజముగు నీప్రవరునకును, హృదయసారమందును, బాహ్యచర్యలందును గల తారతమ్యము కవి యెంత చక్కఁగ వర్ణించినాఁడు! ప్రవరుఁడు తన కామెతోఁ బనిలేదని సూచించుటకె యామె 'యెవ్వతె వీ' ప్రత్యుత్తరముఁ బడయకుండఁగనె తనకుఁగలకార్య మంతయు 'పురంబుఁ జేరనిం కెవ్విధిఁ గాంతుఁ! జెప్పఁగదవే తెరు వెద్ది!' యని యామెకడ నేకరువుఁ బెట్టుచున్నాఁడు. మఱియు నాతనిబ్రాహ్మణభావము తేటపడ 'శుభంబు నీ కగుఁ' అని యామె నాశీర్వదించుచుఁ దన కొండుకోరిక లేమిఁ బ్రకటించుచున్నాఁడు. అయినను వరూథిని జవ్వన మలమికొనియున్న యువతి కామవివశతఁ దెలుపుచు,—'తన కనుఁగవ మెఱుఁగు లబ్బఁ దాటంకములం, జనుఁగవయుఁ గొను వడఁకఁగ''—తత్తఱపాటునందుచు గొంతవడి, నిలిచెనఁట' ఇందుఁ గడపటఁ జెప్పిన ట్రియ్యచోటుల నీమె కిట్టువణఁకును అనఁగా కంపనమును మాటిమాటికి వర్ణించుటఁ జేసి, స్త్రీలలో ఉపరనిశ్వాసము (Diaphragmatic respiration) కంటె, (Costal respiration) పార్శ్వనిశ్వాస మెక్కుడగ నుండునని 'హక్స్లీ' నుడివిన యర్థమును, పెద్దన్న బహుకాలమునకు ముందె తనస్వభావపరిశోధనశక్తిచేఁ గనుఁగొన్నాఁడాయని తోఁపింపఁగలదు. ఇట్లుండి, యీనిండుజవ్వని—బాపని చేలతనంబుఁ జూచి 'సెలవి బొఱనవ్వి'నది. కాని యామెకుఁ 'దన కనుఁగవ మెఱుఁగు లబ్బఁ దాటంకములం జనుఁగవయుఁ గొను వడఁకఁ'' జొచ్చినవి! మాటకుముం దీమె కిట్టితావులఁ గంపనము (వణఁకు) పొడముటనుగూడ విడువక వర్ణించుటచేఁ బెద్దనకు శృంగారరసము నుదిరిన దని మన మెంచ రాదు.

ఎవరికి బుద్ధిపుట్టునటుల వారు తమద్రవ్యమును బరులకు దానపూర్వకముగ వినియోగింపవచ్చునను విషయ మెటుండనిచ్చి స్వసుఖములక్రిందమాత్రము తమధనము వ్యయపఱుపఁగల జనుల విషయము మన మెంకింత యిచట విచారింతము. పైని చెప్పిన తెఱఁగున నిట్టి వా రుద్దేశించకయే పాటుపడువారికుటుంబముల ననేకముల పోషించి నంతమాత్రమున వారిస్వప్రయోజనపరత్వము తగ్గి నింద్యులు కారని వక్కాణింప వీలు లేదు. స్వప్రయోజనపరు లనియు, నింద్యులనియు వారిని బాధించిరో హానిను చేసిరో లేక తొందర పెట్టిరో వారియాస్తిని మనము సంపాదింపఁజనదు. పరధనాపేక్షచనదని మతగ్రంథములు చాట వినమే ? పరధనము నపేక్షింపరామికిఁ గారణముద్దానిని వారు బాగుగ నుపయోగించుచున్నా రనుటగాదు. అదిపరులదై యుండుటయే పరధనాపేక్ష గర్హ్యమగుటకుఁ గారణము. గర్విష్ఠుఁడై స్వప్రయోజనపరుఁ డగుధనవంతు నొకని జూచి "నాకేయాధనముండెనా చేసెంతగ సద్వినియోగముఁ జేసియుందు" నని బహుశః నీకు తలంపు పుట్టక మానదు. నీ వన్నటులఁ జేయుదువనియే నాకోరికయు. నీ వింకొకరిని బోలినస్థితియం దున్నయెడలఁ దిన్నఁగఁ బ్రవర్తింతువనుటకు శ్రేష్ఠతర మగు ఋజావు నీవిపు డున్నపదవియందు జాగరూకతతో సంచరించుటయే యయి యున్నది. భగవంతుఁడు ప్రతివానికిఁ గొన్నివిధులను గొన్నికష్టములను విధించి యున్నాఁడు. నీ వపేక్షింపఁ గలస్థితియం దెటులు ప్రవర్తించెద వనునో నెఱవో దాని ననుసరింపక ప్రస్తుతస్థితియందు నీనడవడినిబట్టియే భగవంతుఁడు నీయోగ్యతాయోగ్యతల నిర్ణయించును.

8వ పాఠము.

మూలధనము.

1వ భాగము.

పైని చెప్పినదానివలన నొకధనవంతుఁడు తనసుఖానుభవముక్రింద వ్యయపఱిచినమాత్రమున వ్యయపఱిచినమేరకు ప్రపంచములోని ధనముయొక్క మొత్తమునుండి తగ్గిపోదనియు వాఁ డెంతవఱకుఁ దనభోజనమునకుఁ దనదుస్తులకు తననిమిత్త మగునితర వ్యయములకును వ్యయపఱచునో యామేర కామొత్తము ధనములోనుండి తగ్గిపోవు ననియు మనకు బోధపడెను. ఇటులు దనకయి వినియోగపడఁగ మిగిలినదానిని దనకయి పనిపాటులఁ జేయువారికిని దన్నుఁ గనిపెట్టుకొని యుండువారికి నన్నవస్త్రముల రూపకముగనో లేకున్న ధనరూపకముగనో యిచ్చును. ధనరూపముగ నీయ

బదుదానితోఁ బుచ్చుకొనువారలు తమ కవశ్య మగుదానిఁ గొనఁగలరుగాన వీనికి ద్రవ్యము నిచ్చుట యున్నవస్త్రముల నిచ్చినటులే పర్యవసానము తేలుచున్నది. ఈ పాటుపడువాండ్ర వందజేని సోమరితనమునఁ గూర్చుండఁబెట్టియును పటివలె సొమ్మును మాత్రము వారి కిచ్చినయెడల దేశమునందుఁ జాలినంత యున్నవస్త్రములు లభింపవు. వీండ్రుదరపోషణార్థము శ్రమపడుటమాని సోమరితనముగఁ దిరుగుచుఁ బనిపాటులు లేక యూరక కూర్చుండుటమాత్రము లభించును.

కాని యీపనివాండ్రను వ్యర్థముగ నుంచుటకంటెఁ బనిలో నియోగించిన యెడల వారికి సౌఖ్యముగను సంతోషముగను నుండును. ఇట్టిపని యధమము పుష్ప జాతుల నాటుట యైనను దమయుజమానుని సంతోషపెట్టుట కయి ప్రాసాదము గట్టుట యయినను, అయ్యెనా వ్యర్థ మనుకొనఁబడుటకు వీలులేదు.

వ్యయపఱుపఁబడుసొమ్ములోఁ జాలవఱకుఁ దిరిగి లాభమును దెచ్చునట్టిపనులను జేయుట కయి పనివాండ్రను బెట్టుటకే వినియోగింపఁబడుచున్నది. అనఁగ నీసొమ్ము వ్యయపఱుపఁబడుమొత్తముకంటె నధికముగ ప్రతిఫలము నిచ్చుపనులయందే వినియోగపఱుచఁబడునుగాన దానివలన దేశమునందలి భాగ్యము మొత్తముమీఁద హెచ్చుచునే యుండును. ఉద్యానవనమును వేయించుటకుఁగాని మలయమారుతములు వీచెడు స్థలాంతరముల మందరగృహములఁ గట్టించుటకుఁగాని పనివాండ్రను నియోగించుటకు బదులుగ వారిచే ధాన్యాదిసస్యములఁ బండించుటయందును ధాన్యమును బియ్యముగ దంపు కర్మశాలలఁ గట్టించుటయందును నియమించి తెలివిగ వ్యవహరించెనేని యీ ధాన్యాదిసస్యముల విక్రయమువలన రాఁగలసొమ్ము ఆయీపనుల కయి వ్యయపఱుపఁ బడినదానికంటె హెక్కువ యయియుండును. ఉద్యానవనమునకును సౌధములకును వినియోగపడుసొమ్ము మరల ప్రతిఫలము దేసెరదు. అటులుగాక యీపనులలో అసలును మఱికొంతద్రవ్యమునుగూడ వచ్చును. ఇటుల ఎక్కువగా వచ్చునదియే "లాభ"మనఁబడును. మొట్టమొదట పనులకు వినియోగింపఁబడునదియే "పెట్టుబడి" లేక "మూలధన" మనఁబడును.

ఈవిధముగ దనసొమ్మును పెట్టుబడి పెట్టునట్టివాఁడు మరలఁ దన కది వచ్చిన తోడనే తిరిగి దాని నాపనికయి వినియోగింపవచ్చును. అందుమూలమున ప్రతిసంవత్సరమును వాఁడు పనివాండ్రను బోషించుచుండవచ్చును. తనకు వచ్చులాభములోఁ గొంత మిగుల్చుచు దానిని దనపెద్దమొత్త మగు "పెట్టుబడి" సొమ్మునకుఁ జేర్చిన రానురాను జెక్కుకూలివాండ్రను నియమింపఁ గలిగి దేశము హెక్కువధనవంతముగఁ జేయవచ్చును. ఇట్లేకదావృద్ధిలో నున్నవ్యవసాయదారుఁడును శేతిపనులఁ జేయు

వర్తకుఁడును జేయుచుండును. తనమట్టుకు తనకు దేశమును భాగ్యవంతముగ చేయవలె నన్న తలంపు లేకపోయినను తాను భాగ్యవంతుఁడను గావలెనన్న యూహతో నీవ్యవహారములఁ జేయుచున్నను దేశమును భాగ్యవంతముగఁ జేయుటకు శ్రేష్ఠ మగునట్టి నిశ్చయ మగుసాధన మిదియే యగుచున్నది! ఏలయనఁగా ప్రతిదేశీయుఁడును పరులధనమును నష్టపెట్టక తనకున్న దానికిఁ గొంచెము గొంచెము చేర్చుచున్న యెడల నాదేశముయొక్క భాగ్యము హెచ్చించుచున్నాఁ డనుట స్పష్టమేగదా ! ఒకనికి నష్టము వచ్చినపుడు ఇంకొకఁడు లాభమును పొందుచుండును. ఇట్టిసంగతిలో దేశముయొక్క ధనము హెచ్చు కానేరదు. జూదమువలనను యాచనవలనను దోపుడువలనను, ఒకని కెంతలాభించునో రెండవవాని కంతనష్టము గలుగును. చేతిపనులు గనులు త్రవ్వుట మొదలగు పనులయందలి నైపుణ్యముచేత నొకఁడు భాగ్యవంతుఁ డగునేని వానికి వచ్చులాభ మంతయు దేశమునకుఁ గలిగినలాభమే యని సంతోషింపవచ్చును. ఏలయన జూదమునందు వలె దీనివలన నితరుల కెవరికిని నష్టము సంభవింపదు.

ఈరీతిగనే యనేకులు తామే వ్యవహారమును జేయక తమకున్న యాస్తి నమ్మివేసి యాధనమును వ్యాపారముఁ జేయువారికి వడ్డీల కొసఁగుదురు. నీ కాస్తి యేమియులేక నీవు కష్టపడుటను జూచి నీయాత్మబంధు వొకఁడు నీకు మరణశాసనపూర్వకముగ నిచ్చినదో లేక నీకష్టార్జితములో నీవు సేకరింపఁ గలిగినదో, నూఱువరహాలసొమ్ము నీకున్నదను కొమ్ము. నీవు మొదటినుండి పాటుపడఁ బొట్టపోసికొనినవాఁడవవుటచే నీకు లాభకారి యగునటుల ఆసొమ్ముతో వ్యవహారముఁ జేయఁదెలియక పోవచ్చును. నీపిల్లల కొఱకై దాని నెన్నిసంవత్సరములు పెట్టెలోఁ బెట్టిబిగించి తాళమును నీతలక్రింద నుంచుకొని పదిలముగ భద్రముగఁ గాపాడినను అది పిల్లలఁ బెట్టునా ! దానిలో నొకదమ్మిడియైన నెక్కువయుండునా ! ఇరువదిముప్పదిసంవత్సరములు దాటినపిదప నీమరణానంతరమున నీపిల్లలు పెట్టెను దెఱచిచూచినను నూఱువరహాలే యగుపడునుగాని యొక కాలువీసమైన నెక్కువ యచ్చటఁ జేరియుండదు. ఇటుగాక ఆపెట్టెలోనుండి సంవత్సరమున కయిదేసి వరహాలచొప్పున వ్యయపఱచుచుంటివేని; ఇరువది సంవత్సరముల తర్వాత వట్టిపెట్టెను తడుము వలసి వచ్చును. ఈ రెండువిధములుగాక నీ వీయఁ దలఁచిన సొమ్మును మరల నీకు ముట్టఁ జెప్పఁ గలవాఁడను నమ్మకముఁ జూపుటకై తగినయాస్తిని హామి (జామీను) గ నుంచి నీసొమ్మును పుచ్చుకొనిగాని నీతో వ్యవహారమును జేయువాని కెవనికైన దీని నీ వీయవచ్చును. నీ విటుల వానికి బదులిచ్చిన సొమ్మును "అసలు" అందురు. నీవద్దఁ దీసికొనిన సొమ్మును వాఁడు వినియోగపఱచుకొనును గాన నందుకు ప్రతిఫలముగ నీకు సంవత్సరమునకు ఇరు

పదియేడు లేక ముప్పదియారు రూపాయిల చొప్పున ప్రతిఫలము నిచ్చును. దీనినే మనము "వడ్డీ" యనియు "ఫాయిదా" యనియు వాడుదుము. ఈసొమ్మును పుచ్చుకొని దానితోఁ గావలసిన యుపకరణములఁ గొనఁగలననియు, అది బట్టలవర్తకమైనచో సాలెవాండ్రకు బట్టల నేయుటకును, సీమబట్టలు కావలెనన్న యచ్చటినుండి వానిఁ దెప్పించుటకు నీయఁగలననియు దీనితో వ్యవహరించినయెడల సంవత్సరము పూర్తియగు వఱకు కనీసము తన కిన్నూరునరహాలయిన రాఁగలననియు నీకువడ్డీక్రింద ముప్పదియారు రూపాయిలఁ జెల్లించినను దనకు మూడువందలరూపాయిలకంటె నధికముగ నిల్చుననియు వానికిఁ దెలిసియున్నయెడల నీవద్ద సొమ్మును సంతోషపూర్వకముగఁ దీసికొనును.

ఇవ్విధమున వర్తకముక్రిందను, చేతిపనులక్రిందను పెట్టుబడిని పెట్టినదేశములయొక్క మూలధనములో చాలభాగము ఆయావర్తకములను, చేతిపనులను చేయువారి సొంతసొమ్ము గాదని మనము జ్ఞాపకమున నుంచుకొనవలసి యున్నది.

2 - వ భాగము.

దేశమునందు ధనము చాలినంతగ నుండినచోఁ బనివాండ్రకు మిగుల లాభించును. ఏలయన యజమానుఁ డెంత బీదవాఁడుగనుండునో వాఁడు పెట్టఁగల పనివాండ్రంత తక్కువమంది యుందురు. దొరతనమువారు తమయధికారములోఁ గొంత యడవిని గొట్టించి యచటఁ గొందఱి కుచితముగ నివేశనముల నిచ్చి చుట్టుప్రక్కలనున్న భూమిని సేద్యమున కుచితముగ నిచ్చెద రనుకొనుము. అట్టిచోటికిఁబోయి కొంతఫలవంతమగు భూమిని సంపాదించెదవనికూడ నూహింపుము. ఆచుట్టుప్రక్కల నివాసముగనున్న వారిలో నొకనిని బిలిచి, యాభూమిని త్రవ్వి సేద్యముచేయుటయందు నీకు సహాయ పడినచో వానికిఁ బండినపంటలోఁ గొంత భాగము నిచ్చెదననియుఁ జెప్పెదవనుకొనుము. అప్పుడు వాఁడు "భూమి ఫలించువఱకు నేనెద్దానిని దిని బ్రతుకుదును? నీకు సహాయపడవలసియున్న నాకు దినము కూలినిమ్ము" ని యడుగ వచ్చును. అట్టి సమయములందు నీకు ముఖ్యావశ్యకములగు వస్తుసంచయముదప్ప మరేమియు నీవద్ద లేకుండిన వానికి పయిరు పండువఱకు నేమియు నీయఁజాలవు. నీవు కష్టపడి దున్నఁగలిగిన సగపాలుభూమిమాత్రము సేద్యమగును. వాఁడు తన పొట్టపోసికొనుటకై యడవులలోని యాకలములకును నదీప్రవాహముల నీటిలోని చేపలకును బోవలసివచ్చును. పెట్టుబడికి ద్రవ్యము నేమాత్రము చేతిలో నుంచుకొనకయె ఫలవంతమైన భూమినైనను సేద్యముచేసి ఫల మనుభవింపఁదలఁచి యివ్విధమునఁ జేయువాని కెవ్వనికైన నిట్టి కష్టము నేపడి వని

ప్రారంభించవలసి యుండును. చాలకాలమువఱకు గొప్పచిక్కులు వానికిఁ దటస్థింపఁగలవు. కాని యున్నిచిక్కులనుబడి కొంతధన మార్జించినతరువాత దానిని వృద్ధి పఱచుటవానికి సులభమై యుండును.

ఏలయన ధనార్జనకు మూలమెప్పుడును ధనమేయనుట ప్రత్యక్షప్రమాణమై యున్నది. అనఁగ మూలధనముమూలముగ ధనము సంపాదింపఁ గలము. పెట్టుబడికి ద్రవ్యములేనిచో పాటుపడువారెప్పుడును దొరకఁ జేరరు. పరిపక్వమును వేయ పాటు పడవలెను, విత్తులు నాటుటకును పైరు పండువఱకును కమతగాండ్ర కిచ్చుటకును ప్రాతిపంటధాన్య ముండవలెను. కమతగాఁడు పనిచేయు పనిముట్లుపకరణముల మూలముగఁ జేయఁబడవలసియున్నవి. చెట్లపొదలను కొట్టివేయుటకు కావలయు గొడ్డలిపిడి (కామ) కఱ్ఱతోఁ జేయఁబడవలెను. గొడ్డలిచేయఁబడిన యినుమును భూమిలోని గనులనుండి త్రవ్వి యెత్తుటకు ఇనుపపనిముట్లు కావలయును. ఇటులే యున్ని విధములగు పనులపట్లఁగూడ, పూర్వమున తగుపనిముట్లు లేక వట్టిచేతులతో చేసినపుడును రాళ్లతో పనిముట్లనుజేసి వానిని ఉపకరణములుగ వాడినకాలములలోను పనిని జేయుటకై జను లెంత కష్టపడియుందురో పని యెంత నెమ్మదిగా జరిగి యుండునో నీవె గ్రహించుకొనఁగలవు. దేశములోని జనులసంఖ్యతక్కువదై యుండి యున్నవారందఱును పొట్టకూటికై పాటుపడువారయ్యును పెట్టుబడికి తగినంతధనము లేకుండెనేని ఆదేశీయులు స్థితియందు జనబాహుళ్యమునుగలదయ్యు అందు సోమరిపోతులసంఖ్య యెక్కువగనుండియు భాగ్యవంతమగు దేశములో నన్నవస్త్రములపట్ల గృహాదుపాయములపట్ల నిరుపేదలైనవారికంటెను హీనతరముగ నుందురు.

వ్యవసాయదారులు కూలివాండ్రకిచ్చు కూలియు నాహారపదార్థములు పెండలగు నితరవస్తువులును దున్నునట్టి పశువు లనుభవించుటకై వ్యయపఱచు ధనమును, బట్టల వర్తకుఁడు సాలివాండ్ర కిచ్చునట్టి ద్రవ్యమును "వ్యవహార మూలధనము"ని యందుము. ఏలయనఁగ అట్టివాండ్రు అవసరమునుబట్టి యెప్పటప్పట నాసొమ్మును వెచ్చించుటయు ధాన్యరూపకముగఁగాని వస్త్రరూపకముగఁగాని గిట్టినతన కది తిరుగ వచ్చుటయుఁ గలుగును. వ్యవసాయదారుని ధాన్యపుపురులు (కణజములు) నాగండ్లు బండ్లు ఎద్దులును, నేఁతగాండ్రమగ్గపునరకుకొట్టులును "స్థిరమూలధనమ"ని యందుము. ఏలయన ఆవస్తువు లుపయోగముగ నున్నంతవఱకును బరుల కియ్యఁబడకయే లాభమును దెచ్చును.

ఆటులఁగాక వ్యవసాయదారుఁ డెడ్లను దనపొలము దున్నుటకొఱకుఁగాక యితరుల కమ్మకమునిమిత్తము పెంచినయెడల నవి "వ్యవహార మూలధనము"గునుగాని "స్థిరమూలధనము"గా జేరదు.

గొప్ప వర్తకుఁడుగాని గొప్ప చేతిపనులు చేసి వ్యాపారముఁ జేయువారిలో గొప్ప వాఁడుగాని తమ వ్యవహారములలో గొప్పలాభముఁ దీయుచున్నారని వినినతోడనే కూలి తగ్గునని కొందఱనుకొందురు. అది పొరపాటు. సాధారణముగ జరుగునది యిందుకు విరుద్ధముగనే యుండును. వర్తకములో నేబాపతు వర్తకమైనను బడిపోవు చున్నపుడు పెద్దపెద్ద వర్తకులు తమవద్ద పనిచేయువారికిఁ బొట్టకూటికిఁ జాలినంత జీతము నైన నిచ్చుటకు సరిపోని వెలలకు తమవద్దనున్న సరకుల నమ్మవలసివచ్చును. కాఁబట్టి యట్టివి తటస్థించినపుడు యజమానులకు లాభ మెక్కువవచ్చుటచేత నెక్కువ కూలి నిచ్చియైన కూలివాండ్ర నెక్కువమందిని, నియోగించుటకు సిద్ధపడుదురు. తక్కువకూలి నిచ్చి సాధారణపుపనివాండ్రఁ బెట్టుటకన్న నెక్కుడుకూలి నిచ్చి మంచిపని వాండ్రను బెట్టుటయే లాభకారియగుననుట యనుభవసిద్ధమై యున్నది. కాఁబట్టి యీ విషయములో గొప్పలాభములతోడిపా టెక్కువకూలి కలిసియుండునని మనము గ్రహింపవలసియున్నది.

3 - వ భాగము.

అనేకులు చేయువలసినపనిని దక్కువమందిచేఁ జేయించుటకు వీ లిచ్చునట్టి యే పనిముట్టైనను యంత్రమైనను మొట్టమొదట వాడుకకు వచ్చినపుడు, చాలమందికి జీవనోపాధి పోవచ్చునుగాని కట్టకడకు దానిమూలముననే యెడతెగక యనేకులకు జీవనము కలుగఁగలదని యనుభవమువలనఁ దేలఁగలదు. అచ్చుకూర్పును, అచ్చొత్తించు మార్గమును మొదట మన దేశమునఁ బ్రవేశముగన్నపు డనేకలేఖకుల జీవనమునకు మోసము తటస్థించినది. ఏలయన నూర్లకొలఁది లేఖకులవలనఁ జేయఁబడుచువచ్చిన పనిని గొంచెముమంది యచ్చొత్తువారే యంతకంటె వేగముగఁ జేయుచువచ్చిరి. మీదప గ్రంథములవెల యీమూలమున చౌకకాఁగా వానిని గొనువారిసంఖ్య హెచ్చుచు వచ్చెను. కొనువారిసంఖ్య హెచ్చినకొలఁది పుస్తకముల నచ్చొత్తువారిసంఖ్యగూడ నభివృద్ధి కావలసివచ్చినందున నెక్కువమందికిఁ బని దొరకసాగెను. ఇటులే యెట్టి క్రొత్తయంత్రసదుపాయ మేర్పడినను జరుగునని మనము తప్పక నమ్మవలసియున్నది.

సొమ్ము పెట్టుబడిపెట్టుట కింతకంటె మంచిత్రోవ గలదు. అది యెంతలాభకారియైన నంతయుపయోగకరమైనది ప్రజలకు మరియొకటి లేకున్నను దానివలనఁ దమపుట్టి మునిఁగినటుల వానిని చెప్పినచో జనులు విసిగి (సణుగు) కొందురు. ధాన్యపువర్తకమునుగాని యితర సస్యములవర్తకమునుగాని చేయువాఁడు వాని వెల తగ్గియున్నపుడే

జాగ్రత్తపడి కొని వెల హెచ్చినప్పుడు లాభమునకు వాని నమ్ముఁజూతురు. ఆలోచన లేనివారలు ధాన్యము ప్రియమైనప్పుడు వర్తకులే యీకొఱతకు కారకులనుకొని వారిని నిందింపఁజూచెదరుకాని యథార్థముగ దేశము తిన్నగ ఫలించనప్పుడు వర్తకు లుండఁబట్టియే యుపవాసములు చేయకుండ జనులు కొంతవఱకైన నెగ్గి రాఁగలుగుచున్నారని తెలిసికొనవలసి యున్నది. ఆవర్తకుఁడు ప్రజాసౌఖ్యము నాలోచించి యిటులు చేయుచున్నాఁడని మాయభిప్రాయము కాదు అందఱివర్తకులవలె వీఁడును స్వలాభము నపేక్షించియే యిటులు చేయునని మే మెఱుఁగుదుము. ధాన్యము చౌకగ నున్నప్పుడు కొని ప్రియముగ నున్నప్పుడు విక్రయించి వర్తకులు లాభమును బొందుట కవలంబించిన మార్గమువలననే పండినసంవత్సరములోని సస్యములు పండనిసంవత్సరపు కొఱఁతను పూడ్చి జనులకు క్షామతీవ్రత నుండి రక్షణము గలిగించుచున్నవి.

ఓడ నడుపువాఁడు తనసముద్రప్రయాణము నాలుగువారములవఱకుఁ బట్టునని యెఱిఁగి బయలుదేఱిన మూఁడువారములకుఁ దగినభోజనసంభారములనుమాత్రము ముంచుకొనినయెడల నారోజాదిపై నావికులకు నెలదినముల కవుఁగ మిగతవారమునకుఁగూడ సామగ్రిని సరిపుచ్చుటకై ప్రతిదినమును వారియాహారములో నాల్గవవంతు తగ్గించి పెట్టించును. అప్పుడు నావికులు తిరుగఁబడి క్షుద్బాధకుఁ దాళలేక వాడుకచొప్పున తిండిని పెట్టుమని కలహించిన నాలవవారమువారు తిండియేలేక చావవలసినవారగుదురు. కనుక పంటలు పండని కాలములందు దేశపుప్రజ లందఱును మునుపటివలెనే భుజించుచుండినయెడల పైనిచెప్పిన నావికులవలెనే యగుదురు. జనులు వాడుకచొప్పున ఆహారమును దినినచో సంవత్సరములోఁ దొమ్మిదిమాసములకుమాత్రము సరిపోఁగలపంటలు పండినగడ్డుసంవత్సర మొకటి తటస్థించెననుకొమ్ము. అప్పుడు వాడుకచొప్పుననే కడుపునిండ జనులు తిన నారంభించిరేని తొమ్మిదిమాసము లయినపిదప మూఁడుమాసములు తిండిలేక యుందురు. అప్పుడు క్షామము సంఘటిల్లును.

దీని నివారించుట యెట్లు? ఓడనువలె నీప్రజాసంఘమునకు భోజనములో నను దినము తగ్గించు నాధుఁడు లేఁడాయె. లోకోపకారము నాలోచించితాను దినుదానిలోఁ దగ్గించుకొనుటకుఁ బ్రతివాఁడు నొప్పుకొనఁడుగద. ధాన్యమునకు మునుపటి వెలయే యుండినయెడలఁ గట్టకడపటి మూఁడుమాసములలోఁ దినుట కొకగింజ యైన లేకుండఁ దిని కాళ్ళు చాపుకొని కూర్చుందురు. ఇటులుండ ముందు కాటకము సంభవించునని తెలిసికొనునట్టి వ్యవసాయదారులును, వర్తకులును, బియ్యము నమ్మువారును మఱికొంద ఱును దమకున్న ధాన్యమును తమగ్రామములలోఁగాని చుట్టుపట్లఁగాని విక్రయమునకు దొరకినంత ధాన్యమును కొని కణజములందు నిలువచేసి యెక్కువవెల కమ్ముఁజూచెదరు.

పంటలెక్కువ ననుసరించి వారు వెలయేర్పఱిచి యావెలకుఁగాని యమ్మమనుటచే జనులు క్షామము రాబోయియున్నదని గ్రహించి తప్పక నిలువచేసికొనఁజాలుదురుగనుక పైని చెప్పిన యోడమీఁదవలెనే యిక్కడకూడ భోజనసంభారములు నిలువఁ జేయఁబడి మఱుచటి పంటకాలము వచ్చువఱకు దానితోఁ గాలము గడపఁబడును కావునఁ గొంతకష్టము పొందట పడుటచేత క్షామబాధచేఁ జావక జనులు ప్రాణములను గాపాడుకొందురు.

ప్రజలు స్వలాభమునే యపేక్షించి ధాన్యమును నిలువఁజేసి యెక్కువవెలల కమ్ముకొనుటయు దేవునికృపవలనను సర్వజ్ఞతవలనను జనులసౌఖ్యమునకే పరిణమించునని గ్రహించి మన మాశ్చర్యపడవలసినవిషయమేగదా ? ఈస్థితి ధాన్యపువర్తకులకే గాక బట్టలు మొదలగుతక్కినవర్తకులకుఁగూడ తటస్థించుచున్నది. ఎవరికిఁ గలమూలధనమును వారు తమకు లాభకరమని తోచినరీతిని స్వేచ్ఛగ వ్యవహరించుకొనవచ్చునేని దేశక్షేమమును కలలోనైనఁ దలఁపకున్నను గడకు వారు ప్రజాసౌఖ్యమునే చేయువారగుచున్నారు.

9. వ పాఠము.

సుంకములు (పన్నులు Taxes)

మొదటి భాగము.

ఆర్యు లనఁబడినహిందువులు పంజాబుదేశమునందుండి సింధునదీప్రాంతములనుండి యాదిమ నివాసులను దఱిమివేసి వారిభూముల నాక్రమించుకొని నెమ్మదిగ సేద్యము చేసికొనుచుండ నాదిమ నివాసుల (Aborigines) లోఁ గొందఱు వారి నకస్మాత్తుగఁ బలువిధముల బాధలు పెట్టుట వాడుకయై యుండెను. ఇట్టిపని హిందువులు తమవ్యవసాయమునకు మిగుల నష్టకరమై యుండుటను జూచి యొకచేత నాగటికొయ్యను బట్టుకొని దున్నుచుండి రెండవచేతిలో ఖడ్గముల నుంచుకొని యాదిమనివాసులు తమ్ము బాధింపవచ్చిన నోడింప సన్నద్ధులై యుండిరి. ఇందుకు నిదర్శనము లనేకములు ఋగ్వేదమునఁ గలవని ఆర్, సి, దత్తు మొదలగు హిందూదేశపు పూర్వచరిత్రకారులు వ్రాసియున్నారు. ఆకాలమున నిట్టికష్టములు వ్యవసాయికునికి యుండుటచే నొక్కొక్కఁడు చేయఁదగినపని యిరువురిచేఁ జేయఁబడవలసి వచ్చినపుడు వారికిఁ గలసంబంధము నివారించుటకై రెండుచేతులతోను రెండువిధము లగుపనులఁ జేయుటలోఁ గలయిబ్బందికైనను హిందువు లొప్పుకొనిరి.

సూర్యోదయకాలమందుఁ దపస్సు చేయుచు విదేహకైవల్యము నొందిరనియు, అనంతర మున శంకరానందులు తిరిగి కామకోటిమఠమునఁ బ్రవేశించిరనియు, వక్ష్యమాణ పుణ్యశ్లోకములు కలవు:—"కాంచ్యామేవసన ప్తతిం త్రిసహితాం వర్షాన్ విభూష్యాసనం శిష్యన్నష్టదిశా గణాయితయతీ న్వాదిశ్యపీఠావనే యాన్వత్యంచదశాబ్దపూర్తి హిమవచ్ఛృంగాశ్రయ శ్శంకరానందైకానుచర శ్చచార పరమం ధీర స్తపోదుశ్చరం॥ తపస్య స్నేహాపా తరుణతర కేర్ధామ్ని వరకే నిలీనోంతర్హిత్వా నిమిషతిచపార్శ్వపరిచరే॥ శ్రీతో రక్తాక్ష్యబ్దే ప్రతిపదితపస్యేవబహుకేశ్వసన్ శిష్యప్యార్త్యానన్యవృత దనదన్ స్వంచసమసం॥ అత్రాంతరేష్టాపియథానియోగం ఆచార్యపీఠం తద్విరోధమాపు॥ తంశంకరానందము దీక్ష్యప్రాప్తాః దేష్టురతం తంనిరపివిశంత॥" కొంతకాలము శృంగగిరిలోనుండి నూతన మునఁ గాంచీపట్టణమున మఠాంతరము విద్యాతీర్థులే స్థాపించియుండవలెను. దానికిఁ గామకోటిపీఠమని పేరు. అది యిప్పుడు కుంభకోణములో నున్నది. విద్యాతీర్థులకు, విద్యానాథ, విద్యేశ, విద్యాశంకరులు, అని అపరనామములు గలవని ప్రాచీనులు నుడివిరి.

49. శ్రీభారతీతీర్థులు శారదాజప్తులయి, మాధవులకు సాశ్రమము, విద్యారణ్యులను బిరుదు నొసంగి వేదభాష్యము రచియింపుమని యాన ఇచ్చినట్లు, శ్రీరామయోగీంద్రులు మణిమంజరీభేదినిలో నుడివిరి. వీరియాశ్రమస్వీకారము శా. శ. 1250 (క్రీ. శ. 1328, విభవ సం॥ర చైత్రశుద్ధనవమి, సిద్ధి పొందినది శా. శ. 1302 (క్రీ. శ. 1380) రౌద్రి సం॥ర, భాద్రపద శుద్ధద్వాదశి యని గురుపరంపరలో నున్నది.

50. శ్రీభారతీతీర్థులు పంచదశీప్రకరణములలోని కొన్నిటిని రచియించిరి. అందులకుఁ దద్వ్యాఖ్యాతలును, భారతీతీర్థవిద్యారణ్య మునివర్యకింకరులును, విద్వాంసులును, అగు రామకృష్ణులు రచియించిన తృప్తిదీపప్రథమశ్లోకవ్యాఖ్య యొక నిదర్శనము. అది యేమన, "తృప్తిదీపాఖ్యం ప్రకరణమారంభమాణః॥శ్రీభారతీతీర్థగురుః॥" ఇత్యాది. మఱియు దాని రెండవపద్య ప్రతీకలో, "(ప్రత్యక్) తత్త్వవివేకాఖ్యగ్రంథే శ్రీమద్విద్యారణ్యగురుభిర్నిరూపితం." అని యున్నది. ఇదియుఁగాక ప్రతిపాద్యాంశవర్ణనలోఁగూడ గురుశిష్యులకు సూక్ష్మభేదములు నున్నవనియు, వానిని సమన్వయింపవగుననియు, నప్పయదీక్షితు లగునర్వాచీనులు నుడివిరి. రామకృష్ణులు ప్రత్యక్ తత్త్వవివేకమును, తృప్తిదీపములో సమన్వయించిరి. జీవేశవిభాగమును, మాయావిద్యావిభాగమును, లోనగు. మఱియు చిత్రదీపమునకు, బ్రహ్మానందమునకుఁ గలసిద్ధాంతలేశభేదములు అప్పయ్యదీక్షితులు సిద్ధాంతలేశసంగ్రహములో సమన్వయించిరి. దీపములయంతమందు ఫలశ్రుతియున్నది. శాంతిప్రకరణము దదిమృగ్యంబు. లోకప్రథఁగూడ

గురుశిష్యు లిద్దఱు నేతద్గ్రంథకర్త లగుటకు సహకారి. దీపపంచకము భారతీతీర్థకృత మనియు, లాఁతిపాత్తము విద్యారణ్యకృత మనియు, నూహింపనగు.

51. "దృగ్దృశ్యవివేకము" అను నొక వేదాంతప్రకరణము, భారతీతీర్థులవారు రచియించిరని, తద్వ్యాఖ్యాత లగు బ్రహ్మానంద భారతీమునులును, అప్పయ్యదీక్షితు లును, నుడివిరి. కాని తెలుఁగున దాని ననువదించిన బ్ర. శ్రీ. పట్టాభిరామదీక్షితులుగారు శ్రీమచ్ఛంకరకృత మని ప్రకటించిరి. అది ప్రమాణవిధురముగాన నుపేక్షణీయము.

52. కాలనిర్ణయ మను పంచప్రకరణములు గలస్మార్తానుష్ఠానకాలనిబంధనగ్రంథము మాధవులు చేసినట్లు గ్రంథాదివలనను, లోకప్రథవలనను, గానంబడును. కాని క్రీ. శ. 1878 సం॥రలో బెంగుళూరిలోఁ గన్నడమందు నచ్చుపడిన కాలమాధవీయ పంచమప్రకరణాంతమందు "ఇది భారతీతీర్థవిరచితకాలమాధవీయకాల నిర్ణయః స్సమాప్తః." అని యున్నది. ఈయుపసంహారగద్య గ్రంథోపక్రమమం దున్న "వ్యాఖ్యాయ మాధవాచార్యో ధర్మాన్ పారాశరానథ। తదనుష్ఠానకాలస్య నిర్ణయం వక్తు ముద్యతః." అను స్పష్టశ్లోకమునకు విరుద్ధముగాన, న్యాయవేత్తల కది రుచింపదు.

53. వైయాసిక న్యాయమాల యను గ్రంథమును దాని వ్యాఖ్య యగువిస్తరమును గూడ భారతీతీర్థులే వ్రాసిరని తచ్ఛోధకు లగు శివదత్తపండితులు నుడివిరి, గాని యీ నుడువు ప్రమాణసహ మనుట సాహసము. ఈయభిప్రాయము ముందు మాధవసాయణ కృతగ్రంథవిమర్శలో విపులతరముగ నుపపాదింపఁబడును.

54. మాధవులకు విద్యాతీర్థుల ముఖ్యశిష్యు లగు నింకొక గురువులు గలరు. వారు శ్రీశంకరానందస్వాము లని పంచదశీప్రకరణ వివరణప్రమేయసంగ్రహాదులందలి గురుస్తుతివలన స్పష్ట మగును. "నమః శ్రీశంకరానంద గురుపాదాంబుజన్మనే." అను పంచదశీ ప్రథమశ్లోకాద్యార్థమువలన మాధవులకు సన్న్యాసాశ్రమము శ్రీశంకరానందు లిచ్చి రని యుద్రభాష్యశోధకు లగువామనశాస్త్రిలవారితలంపు. అది పూర్వోదాహృతవాక్యములకు విరుద్ధముగానఁ జింత్యము.

55. శ్రీశంకరానందులు, శంకరకృతి విష్ణుస్తోత్ర మగు షట్పదికి మంజరీ యను వ్యాఖ్యను, ప్రస్థానత్రయమునకును, 32 ఉపనిషత్తులకును, బ్రాహ్మపాకముగ దివ్య దీపార్థము వ్యాఖ్యఁ జేసి, సర్వోపనిషత్సార మగు నాత్మపురాణ మను గొప్పయపూర్వగ్రంథమునుంగూడ లోకోపకారముకొఱకు రచియించిరి. ఇది దేవనాగరలిపిలో ముద్రిత మయినది.

56. శ్రీవిద్యారణ్యులు శ్రీవిరూపాక్షములో శాంకరపీఠమును స్థాపించి అష్టబ్రహ్మచారులకుఁ దురీయాశ్రమమిచ్చి, వారికి వేదాంతోపదేశముఁ జేసి, వారి నష్టపీఠములందు నియమించి శ్రౌతస్మార్త ధర్మమును, సనాతనాగతాద్వైతమతమును స్థాపించిరనియు, గురురత్నమాలావ్యాఖ్యాతలు వ్రాసిచ్చిరి. వారిలో శ్రీచంద్రశేఖర భారతులను శృంగగిరి పీఠమందును, శ్రీనృసింహ భారతులను విరూపాక్షపీఠమునందును, నియమించిరి. దీనివలనను, శ్రీశృంగగిరి పీఠాచారమువలనను, మాధవులుఁగూడ బ్రహ్మచర్యాశ్రమమునుండియే సన్న్యాసము స్వీకరించిరని తేలును. దీని కనుగుణముగనే మణిమంజరీభేదినీకారులుఁగూడ వ్రాసిరి. తద్విరుద్ధముగ నధువాతములగు మణిమంజరీకారులు మాధవులు గృహస్థాశ్రమమును స్వీకరించిరనిరి. ఆనందపుచింత్యము. మఱియు కూడ్లిగి, పుష్పగిరి, శివగంగ, కుంకేశ, ఆరణి, అభినవ విరూపాక్ష పీఠాదులు, శృంగగిరి విరూపాక్షపీఠముల శాఖోపశాఖలని తెలియవగు.

57. ఇచ్చటఁ బ్రసంగసంగతిగ కొంత విమర్శ చేయఁబడును. దీనిలోఁ గించిత్తైన సుగుణమున్నయెడల మధ్యమణులగు పీఠస్థులు దానిని గ్రహింతురుగాక. లేకున్న నీలకంఠునివలె శిష్యగతిష్పు సహింతురుగాక. వైదికమార్గప్రవర్తన వ్యాపనము కొఱకు నద్వైతపీఠములు స్థాపింపఁబడినవి. అటులే విశిష్టాద్వైత పీఠములగు అహోబిళ, పరకాల, వానమామలాదులు, ఉడిపి, అక్షోభ్యతీర్థ, ఉత్తరాది, రాఘవేంద్రస్వామి, వ్యాసరాయాది ద్వైతమఠములును, వల్లభ పీఠములు లోనుగాఁగలవి, మనదేశమున బహుళముగా స్థాపింపఁబడియున్నవి. ఈనిపీఠస్థులు సాధనచతుష్టయసంపత్తి తప్పకగలిగిన సన్న్యాసులుగా నుండవలసినదను చెప్పుట శ్లాఘనీయమే. పీఠస్థులు తీవ్రవైరాగ్యులై కొంతకాలము తపం బొనరించి లోకలోకాలము శిష్యులకు ధర్మబోధనముఁ జేయుచుఁ, జేయించుచు, నుండవలసినదని పీఠస్థాపకుల యుద్దేశమై యుండనోపు. కాని కొందఱి ప్రకృతిప్రవర్తన వేరుగానున్నట్లుగ వినము. ఒకపీఠస్థులు అహర్నిశము విషయాసక్తులై క్రిమినల్ కోర్టులో శిక్షఁబొంది సిద్ధిఁబొందిరనియు, ఇంకొకరు పరంపరహక్కు గలిగినపీఠములోని గణకులతోఁ గలహించి, వారు తెచ్చిన దావాలో విజితులై తమస్వస్థానము విడిచి వెడలిరనియు, మఱియొకరు ద్రవ్యాశచే నహర్నిశము శిష్యులతోఁ గలహించుచు, శిష్యులుగానివారికి, శిష్యులని శ్రీముఖములఁ బంపించుచు, వాని నుల్లంఘించినందులకు వారి కాంక్ష వేయుచు, వారు తెచ్చు సివిల్ క్రిమినల్ దావాలకుఁ బ్రత్యుత్తరమిచ్చుటలోను, వానికి ప్రోద్బలకములగు సాక్ష్యములఁ గూర్చుటయందుఁ గాలక్షేపముఁ జేయుచున్నారని వినికి. ఇంకొకరు ఇతరపీఠస్థు లిచ్చిన యాంత్రపత్రికను నిరాకరించి ద్రవ్యాదులకులోనై శుద్ధపత్రికల నిచ్చుచున్నారని

యును, కొందఱు, ఈతంటాలు లేక కాలము గడుపుచున్నారనియు, మొత్తమున నందఱు ధనాశాపరులై శిష్యులనుండి పీకైనంత ధనము లాగి తమబంధువులబొక్కసము నించుచున్నారనియు వదంతి. సన్న్యాసులగు గురువులకే యింత ఐహికవాసన హెచ్చుగ వారిశిష్యులకు పారత్రికగంధ మేలయుండును? మఱియు నింకఁ గొందఱు లజ్జలేక దారపుత్రాదులతో సంచారముఁ జేయుచున్నారఁట. ఇట్టిసంగతు లన్నియుఁ నేను జూడకపోయినను, వినుటచే నిందులో లేశమైనను నిజమయినచో విచారము గలుగుచున్నది. వీరే యిటులుండఁగ వైశ్య, జేంద్ర, శైవ, కంపాలి, లింగాయతాదిగురువుల సంగతియు, దేవాలయాదులధర్మకర్తలగు యాత్ర్యాదులసంగతియు, నడుగనేల? ఇట్టిశోచనీయ మగుదురవస్థ మాఱి మంచికాల మెప్పుడు వచ్చునోయని సర్వేశ్వరునిఁ బ్రార్థించెద.

58. మాధవసాయణకృతగ్రంథములు. మాధవసాయణులు శ్రౌతస్మార్త గ్రంథములు పెక్కులు రచియించిరి. ఇందులకు బహుకారణములు గలవు. మన హిందూ దేశములోఁ గలిప్రవిష్టమయినతోడనె, శ్రౌతవిద్య, శ్రౌతకర్మము, రానురాను ఉత్సన్నమవునని భావిజ్ఞులయిన పరాశరప్రభృతు లరసి బ్రాహ్మణాదులకుఁగూడఁ గృష్యాదులు నిత్యకర్మములుగ నుపదేశించిరి. కాలము ప్రబలముకాఁగా, వేదవిద్య, ఇతరకళలచే నభిభూతమయి, ధర్మ మధర్మముచే నాచ్ఛాదితమయి, వర్ణాశ్రమవ్యవస్థలేక, ఒకరి యాచారము లింకొకరనుష్ఠింపఁగ, స్వరాష్ట్రపాలనముఁ జేయు క్షత్రియరాజుల బలము నష్టముగాఁగ, ఇతరవర్ణజాతిప్రభువులు మనదేశము నాక్రమింపఁగ, అగ్నికిఁ దోడు గాలి యయినటుల, శాక్యోదిత బౌద్ధమతము తచ్ఛాఖాదులగు వైనాశికమతంబులుఁ గూడఁ బ్రబల, శ్రౌతకర్మానుష్ఠానము నిర్మూలమయ్యె. అనంతరము భరతఖండములో ననేకతంత్రాగమ విద్యలు ప్రబలి, శైవ, వైష్ణవ, శాక్తేయాది దర్శన ప్రాబల్యము హెచ్చి, యూరూర గుళ్లుగోపురములు, వేద విరుద్ధాచారములు వ్యాపింప, శ్రౌతకర్మ మీమాంసా శాస్త్రజ్ఞులు కొంతవఱకు విజృంభించి, కుమతతర్కానుసారముగ శ్రుతుల తాత్పర్యము భిన్నముఁ గావించి, నాస్తికప్రాయములుగాఁగ, ఉపనిషన్మతము మూలలం బట్టి, దాని నుద్ధరించుటకు శ్రీశంకరాచార్యులు ఆసేతుహిమాచలము దిగ్విజయముఁ జేసి, శ్రౌతస్మార్త కర్మానుష్ఠానమును, అద్వైత మతమును, స్థాపించి తత్స్థాపనను నిలకడఁ జేయఁగోరి నాలు గద్వైతపీఠములను నాలుగు దిక్కులను స్థాపించిరి. తదనంతరము దక్షిణహిందూస్థానమున, పాంచరాత్రాద్యాగమములు ద్రవిడప్రబంధములు ప్రబలి, వానిని వేదాంతమును సంపుటిఁజేసి, ఆయుభయ వేదాంతములను శ్రీరామానుజాచార్యులవారు ప్రవర్తింపఁజేసి విశిష్టాద్వైతమును స్థాపించిరి. తదుపరి శ్రీఆనందతీర్థులు

తులువదేశాదులలో సర్వవేదము, పాంచరాత్రము, మూలరామాయణము, విష్ణుప్రతిపాదకమనియు, తత్వము ద్వైతమనియు, స్థాపించిరి. ఇటులే శైవాది బహుదర్శనములు ప్రబలి మన దేశములో "ఇదమిత్థమ్;" అని తెలియకుండఁగ వారివారి బుద్ధి ననుసరించి మతప్రవర్తకులు బయలు వెడలిరి. మాధవకృత సర్వదర్శనసంగ్రహ పంచదశులలో 16 మతములను సయుక్తికముగఁ బ్రపంచముఁ జేసినారు. ఇట్లు కలిలో వివిధజ్ఞాన మార్గములు క్రీ॥ శ॥ 12 శతాబ్దాంతమువఱకుఁ బ్రబలెను. మఱియు క్రీ॥ శ॥ 10 శతాబ్దము మొదలు 13 శతాబ్దమువఱకు 'దేవగిరి' 'ఓరుఁగల్లు' అను రెండు సంస్థానములు కృష్ణా నర్మదానదులమధ్య నుండు దేశములలో వరుసఁగ తురుష్క హిందూప్రభువులకు లోనైయుండె, క్రీ॥ శ॥ 14 శతాబ్దాది నీయుభయరాష్ట్రములు విచ్ఛిత్తిఁ బొంది, 'భామిని' 'విజయనగరము' లోనుగాఁగల సంస్థానములుగ మాఱెనవి. ఈవిషయము అస్మత్కృత 'విజయనగరచరిత్ర' లో విపులముగ నున్నదిగాన నిందు గ్రంథవిస్తరభీతిం బొందుపఱుపలేదు. ఓరుఁగంటి యాంధ్రరాజులకు వేదవ్యాసంగమంతంతగా నభిరుచియున్నట్లు గనుపింపదు, ఉన్న నవకాశములేదు. వారి కెప్పుడును స్వరాష్ట్రముపైఁ బరరాజుల యుద్యమమునకుఁ బ్రతికూలానుష్ఠానముచేఁ గాలము తీఱెను. కొద్దిగ నవకాశమున్నపుడు ప్రతాపరుద్రాదులు అలంకారాది గ్రంథరచనకుఁ దగు సాయముఁజేసిరి, గాని వారికి మంత్రమంత్రార్థ శ్రవణమందు ఆస్థ లేకుండెను. దేవగిరి, కూల్బర్గా, కర్నూలు, ఆర్కాటు, నవాబులు తురకలు. వారు దక్షిణ హిందూదేశమునందుఁ జెలరేఁగి మన మతాచారములకు భంగముఁ జేయఁగ, వేదవిరుద్ధములగు భిన్నప్రస్థానంబు లుద్భవిల్లి విజృంభించెను.

59. మఱియు వేదము భాష్యసంస్కృతముకంటె నతికఠినముగాన దుర్బోధము. తదుదితకర్మానుష్ఠానము దుష్కరతరము. దాని సాకల్యముగ నరయువలయు నన వేదాంగములను, వానిటీకలను నవశ్యము చదువనగు. ఇది దుష్కరతమము. కాన శిక్షాద్యంగముల ననుసరించి వేదములకు సాకల్యముగ వ్యాఖ్యానము ఋషులుగాని, తదర్వాచీనులుగాని కావించినా రాయనిన, లేదనవలసివచ్చెను. కొందఱు కొంతవ్రాసినను వారియభిమత మగు వేదాంతామసారముగను, సాభిమానులై కొన్నిచోట్ల వేదాంగ నిబంధనల నతిక్రమించి టీకలు వ్రాసిరిగాని కర్మ కనుకూలముగ షడంగములకులోనై వ్రాయలేదు; లాఁతివారు సాకల్యముగ వ్రాయలేదు. స్కందస్వామి, భవస్వామి, గుహదేవ, శ్రీనివాస, మాధవదేవ, ఊవట, భట్టభాస్కరమిశ్ర, భారతస్వామి, [illegible] ఆనందతీర్థ, ఘుష్ణకనాత్రి కారాదులు వేదములలోని స్వల్పభాగములకుమాత్రము టీక నొనరించినను, వానిప్రచారము శ్రౌతకర్మలలో మృగ్యంబు. వానిలోఁ జాలభాగ

మిప్పుడు శ్రుతపూర్వమే గాని దృష్టపూర్వము గాదు. మఱియు శ్రీశంకరాచార్య, శ్రీ సురేశ్వర వివరణాచార్య, వాచస్పతిమిశ్ర, ఆనందగిరి, శ్రీరామానుజాచార్య, శ్రీ మధ్వాచార్య, సుధాకారాది విద్వాంసులు వేదాంతగ్రంథములనే వ్రాసి ప్రకటించిరి గాని కర్మకాండయం దంతగ శ్రమఁ జేయలేదు. కాన వారిశిష్య ప్రశిష్యులు వ్యాపింపఁ గర్మము మూలఁబడెను. ఇంతేకాక శ్రీపూర్ణప్రజ్ఞ సుధాకారమతానుసారముగఁ గలిగిన కర్మకాండస్థ ప్రతిపదమునకుఁగూడ విష్ణువే ముఖ్యార్థ మనుబోధ ప్రబలి కర్మయందు శ్రద్ధ దూరాపాస్తమై యుండవోవు. మఱియు, కర్మబ్రహ్మకాండాత్మక మగు శ్రుతియు, తన్నిర్ణాయక మగుభగవజ్జైమిని బాదరాయణీయ పూర్వోత్తర మీమాంసాద్వయమును, గూడ నప్రత్యయకం బగుకాలము తటస్థించెను. కాన వేదార్థరహస్యము, ఈకర్మభూమి యగుభరతఖండమందు నుత్సన్నమై, మ్లేచ్ఛతత్ప్రియజనభూయిష్ఠ మయిన దుష్కాల మగు క్రీ॥ శ॥ 13 శతాబ్దాంత ముదయించెను. ఇట్టిధర్మగ్లానిరాఁగాఁ దన్నివారణార్థము హిందూరాజ్య మగు శ్రీవిద్యావిజయనగరసంస్థాపనమునకుఁ గారకులు ప్రాదుర్భవించిరి.

60. ఓరుఁగల్లురాజ్యము తురకలచే రూపుమాయ, భామినీరాజులలోఁ బరస్పర కలహములు హెచ్చ, యాదవకులోత్పన్నులును, బల్లాలరాజవంశస్థులును, అగుసంగమ తత్పుత్రహరిహరబుక్కణ్ణోపతులు, వారిదోర్బలముచేతను, ఈశ్వరానుగ్రహముచేతను, పంపాక్షేత్రసమీపమునందుండు కొంతదేశమును సంపాదించిరి. వహ్నికివాయువువలె సాయణకులోద్భవులగు మాయణ తత్పుత్ర మాధవసాయణులు యాదవరాజులకుఁ, గులగురువులుగను, మంత్రులుగను, ఉండి గడుసహాయులైరి. మాయణాదులసాయంబున యాదవరాజ్యంబు నిలుకడ నొంది, అభివృద్ధిఁ జెంది, వరుసఁగ దక్షిణదేశమంతయు వ్యాపించె. "ఇదంబ్రాహ్మ్యమిదంక్షాత్రం" అనులోకోక్తి నెఱయ మాధవులు విజృంభించి వైదికమార్గము నుద్ధరించి రాజ్యమునకుఁ బ్రధానపట్టణమును శ్రీచక్రాకారముగ నిర్మించి దానికి శ్రీ విద్యావిజయనగర మను నామమిడి, దానిని సార్వభౌమత్వముతోఁ గూడ హరిహరనృపతి కిచ్చిరి. కాన దక్షిణభరతఖండము తిరిగి హిందూప్రభువులకు లోనవుటం జేసియు, ఇతరమతస్థు లగుపరరాజులభయము లేమింజేసియు, విజయనగరరాజులకు నీశ్వరానుగ్రహముచేఁ బ్రజారక్షణమందువలెనె వైదికమార్గప్రవర్తనమందుఁగూడ నాస్థాశ్రద్ధలు హెచ్చె. భోజరాజుకాలమందు సంస్కృతసాహిత్యగ్రంథములు వృద్ధినొందినటులె కృష్ణదేవరాయల దినములలోఁ దెలుఁగు కన్నడకబ్బము లబ్బినట్లును, ఇప్పటి కాలములో నింగ్లండు మొదలగు దేశములలో రాజప్రజానస్తానముచేతను పశ్చిమదేశ భాషలలో నన్నికళలయందుఁ గోశములు ప్రబలినట్లును, శ్రీహరిహర బుక్కమహారాజ

కాలములో శ్రౌతస్మార్తవిద్య వన్నె తక్కెను. ఇందుకు సింత వన్నిపతో పకారకములు శ్రీ బుక్క రాజా గురుకటాక్షమువల్ల శ్రౌతస్మార్తాగమరహస్యము లెన్నఁగ నరయుటయు, వానిని వ్యాఖ్యింపసమర్థు లగు తన్మంత్రిశేఖరు లగుమాధవసాయణులు సకలవిద్యాపారంగతు లగుటయునని యిదివఱలోఁ జెప్పఁబడెఁగద. ఈయుభయకారణంబులచే మాధవసాయణులు హరిహరబుక్కరాజాజ్ఞాపుత్రులై శ్రీ విరూపాక్ష, శ్రీభువనేశ్వరీ, కటాక్షపాత్రులై, శ్రీవిద్యాతీర్థభారతీ తీర్థానుగ్రహముచే శ్రౌతస్మార్తగ్రంథంబులను, తండోపతండంబులుగ వెల్లిగొలిపిరి. అందువలన నైహికాముష్మిక శ్రౌతస్మార్తాదికర్మములు, మోక్షసాధనము లగుభక్తి జ్ఞానవైరాగ్యములు, లోకవ్యవహారమునకు నావశ్యక మగు ధర్మశాస్త్రము, ఆయుర్వేద ధనుర్వేదములు, ఇతరకళలు, మన దేశమందు వ్యాప్తమయ్యె.

61. మాధవసాయణు లనేకగ్రంథంబులు వ్రాసిరని ప్రాచీనులు నుడివిరి. ఒకరు 1400 గ్రంథంబు లని చెప్పిరి. జర్మనీదేశీయులు, ఆస్ట్రేదేశీయులు, వ్రాసినజాబితాల ననుసరించియు, నాకుదొరకినట్టియు, నేను విన్నట్టియు, మఱి కొన్నిటినిఁ జేర్చి మాధవసాయణులగ్రంథముల పట్టికను అకారాదిగఁ బొందుపఱచి, యథామతిని వివృతో వానిలోఁ గొన్నిగ్రంథముల యంశాదులను సంక్షేపముగ వ్రాసెదను. వీనిలోఁ గొన్నిటికి సాయణులు కర్తలు, మాధవులు పరిష్కర్తలు, మఱి కొన్నిటికి మాధవులే కర్తలు. లాఁతి పొత్తములఁ గానమింజేసి వాని కర్తృనిర్ధారణము చేయులేదు.

మాధవసాయణకృతగ్రంథములపట్టిక.

62. మాధవకృతమునకు ‘మా’ అనియు, సాయణకృతమునకు ‘సా’ అనియు, ఉభయులకు ‘ఉ’ అనియు, గుర్తులు వేయఁబడును.

1. అథర్వవేదభాష్యము. ఉ
2. అద్భుతదర్పణము.
3. అధికరణరత్నమాలఅను వైయాసికన్యాయమాలను శేకభారతతీర్థకృతమనియు,
4. తద్విస్తరము. ఉ.
5. అనుభూతిప్రకాశ అనుపరోక్షోపనిషదర్థప్రకాశ. మా.
6. అపరోక్షానుభూతిటీక. మా.
7. అభినవమాధవీయము. మా.
8. అష్టకటీక.
9. అష్టోత్తరశతోపనిషద్దీపికా. ఉ.
10. ఆత్మానాత్మవివేకము.

11. ఆర్షేయబ్రాహ్మణభాష్యము. సా.
12. ఆశ్వలాయనదర్శపూర్ణమాససూత్రభాష్యము
13. ఉపగ్రంథసూత్రవృత్తి.
14. ఋగ్వేదభాష్యము సా.
15. ఐతరేయబ్రాహ్మణభాష్యము. సా.
16. ఐతరేయారణ్యకభాష్యము. సా.
17. కర్మకాలనిర్ణయము.
18. కర్మవిపాకము.
19. కల్పభాష్యము.
20. కాఠకభాష్యము.
21. కాలనిర్ణయమను కాలమాధవీయము. మా.
22. కురుక్షేత్రమాహాత్మ్యము.
23. గోత్రప్రవరనిర్ణయము.
24. చరణవ్యూహభాష్యము. సా.
25. ఛాందోగ్యోపనిషద్బ్రాహ్మణభాష్యము. సా
26. జాతివివేకశతప్రశ్న.
27. జీవన్ముక్తివివేకము. మా.
28. జైమినీయన్యాయమాలా. సా.
29. తద్విస్తరము. మా.
30. తత్త్వభేదము.
31. తాండ్యబ్రాహ్మణభాష్యము. సా.
32. తిథినిర్ణయము.
33. తైత్తిరీయసంహితాభాష్యము. సా.
34. తైత్తిరీయబ్రాహ్మణభాష్యము. సా.
35. తైత్తిరీయారణ్యకభాష్యము. సా.
36. తైత్తిరీయోపనిషల్లఘుటీక. సా
37. తైత్తిరీయసంధ్యాభాష్యము.
38. త్రియంబకీభాష్యము.
39. దక్షిణామూర్త్యష్టకటీక.
40. దత్తకమీమాంసా.

SUPPLIMENT TO THIS ISSUE.

ప్ర క ట న.

ఇప్పుడు సంపుటములుగా ముద్రింపఁబడుచున్న రావుబహదూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి పుస్తకములలో నెనిమిదిసంపుటములు విక్రయమునకు సిద్ధముగానున్నవి. తక్కిన రెండుసంపుటములును ఆగష్టునెలలోపల సిద్ధమగును. కాలికోగుడ్డలో నిండుగా బైండుచేయఁబడిన సంపుటములు ప్రత్యేకముగా నీక్రింది వెలలకు దొరకును—

		దళసైన కాగితములవి.	పలుచని కాగితములవి.
		రు. అ. పై.	రు. అ. పై.
౧.	సంపుటము.	౩-౦-౦.	౨-౮-౦.
౨.	,,	౩-౦-౦.	౨-౮-౦.
౩.	,,	౩-౮-౦.	౩-౦-౦.
౪.	,,	౩-౮-౦.	౩-౦-౦.
౫.	,,	౩-౮-౦.	౩-౦-౦.
౬.	,,	౩-౮-౦.	౩-౦-౦.
౭.	,,	౩-౮-౦.	౩-౦-౦.
౮.	,,	౩-౮-౦.	౩-౦-౦.
౯.	,,	౪-౦-౦.	౩-౮-౦.
౧౦.	,,	౩-౮-౦.	౩-౦-౦.

అంచెకూలి కొనువారే పెట్టుకొనవలెను. దళసరికాగితములసంపుటముల పైని గిల్టక్షరములు వేయఁబడియున్నవి. సంపుటములన్నియు మొత్తముగాఁ గొనువారికి దళసరికాగితముల సంపుటములు పదియు నిరువదియైదు (రు 25-0-0) రూపాయలకును, పలుచని కాగితముల సంపుటములు పదియు నిరువది (రు 20-0-0) రూపాయలకును, ఇయ్యఁబడును. ఏయేసంపుటములలో నేయేపుస్తకములు చేరియుండునో యీపట్టికవలనఁ దెలియవచ్చును.

IMPORTANT NOTICE.

All the Volumes for Rs. 20-0-0 before 15th August 1899.

ఆగస్టు 15 వ తేదిలోపలఁగొనువారికి 10 సంపుటములను రు 20-0-0.

వి జ్ఞా ప న ము.

ఆంధ్రభాషాభిమానులగు సుహృదులారా !

నా పుస్తకముల నన్నిటిని క్రొత్తయక్షరములతో మంచికాగితములమీఁద సంపుటములుగా నచ్చువేయించుచున్నాను. ఇట్టిపనిని నిర్వహించుట కధికధన సాధ్యమన్నయంశ మెల్లవారికిని విశదమయియున్నది. ఈవఱ కున్నప్రకారముగా నా పుస్తకము లన్నిటియొక్కయు వెలలు దాదాపుగా ముప్పదిరూపాయలవఱకు నగునని యీ పుస్తకముల పట్టికను జూచువారి కెల్లరకు స్పష్టమగును. ఇప్పు డొక్కసారిగా నిరువది రూపాయలను అగస్టునెల 15 వ తేదిలోపల దయచేయువారికి మంచిదళమైన నునుపుకాకితములమీఁద నచ్చువేయఁబడి, గిల్టక్షరములు వేసి కాలికోగుడ్డతో పూర్ణముగా బైండు చేయఁబడినసంపుటము లన్నియు నియ్యఁబడును. పూర్తిగా ముద్రింపఁబడినతరువాత అగస్టునెల 16 వ తేది మొదలుకొని యీసంపుటముల వెల ముప్పదిరూపాయ లుండును. ఈదళమైనకాగితములతో వేయఁబడు ప్రతులుగాక పలుచనికాగితములతో సహితము వేఱుగా సంపుటములు వేయఁబడుచున్నవి. ఇప్పు డొక్కసారిగా పదునేనురూపాయలను అగస్టునెల 15 వ తేదిలోపల నిచ్చువారికి పలుచనికాగితములమీఁద ముద్రింపఁబడి కాలికోగుడ్డతో బైండు చేయఁబడిన యీసంపుటము లన్నియు నియ్యఁబడును. పూర్ణముగా ముద్రింపఁబడిన తరువాత అగస్టునెల 16 వ తేది మొదలుకొని యీసంపుటముల వెల యిరువదిరూపాయ లుండును. టపాకర్చులను పుస్తకములను గొనువారే భరింపవలయును. పుస్తకముద్రణవ్యయములకొఱకు సొమ్మవశ్యముగాఁ గావలసియున్నందున, అగస్టునెల 15 వ తేదివఱకును ఇట్లు తక్కువవెలల కిచ్చుటకు నిశ్చయింపఁబడినది. ఈ ప్రకారముగా ముందుగా సొమ్మిచ్చు భాషాభిమానులు తాము లాభమును బొందుటయే కాక నాకును సహాయము చేసినవా రగుదురు. కాఁబట్టి దేశాభిమానమాననీయులగు మహాశయు లందఱును నాకీవిధముగా తోడ్పడుదురని వారిని వినయపూర్వకముగాఁ బ్రార్థించుచున్నాను. ఇప్పుడు విడివిడిగా నున్న

పుస్తకముల నన్నిటి నొక్కసారి మొత్తముగాఁ గొనువారికి అంచెకూలి గాక పదునేనురూపాయలకే యన్నిపుస్తకములు నియ్యఁబడును. ఇష్ట మున్నవారు ముందుగాఁ దెలిపినచో నయినవాల్యూములను (V.P.P.) వాల్యూపేయేబిలుగాఁ బంపి సొమ్ము వసూలు చేయఁబడును.

పుస్తకములను గోరువారు చెన్నపట్టణము, పరశువాకము, ఆది యప్పమొదలివీధి ౮ నెం. గృహమున స్థాపింపఁబడియున్న శ్రీచింతామణి ముద్రాక్షరశాలమేనేజరుగారికి వ్రాసి పుస్తకములను దెప్పించుకొనవలెను.

20, విల్లాలవీధి.
పరశువాకము, చెన్నపురి.
౧౦ జూలయి ౧౮౯౯ వ సం.

ఇట్లు
విన్నవించుకొనువాఁడు,
కందుకూరి- వీరేశలింగము.

శ్రీచింతామణీ ముద్రాక్షరశాలలో వెలకుదొరకు పుస్తకములు.
రావుబహాదూరు కందుకూరి - వీరేశలింగముగారిచే రచియింపఁబడినవి.

మొదటి సంపుటము.— VOL. I.

దళసరి. — పలుచని.

రు. 3-0-0.] ప్రహసనములు. [రు. 2-8-0.

		రు.	అ.	పై.
	(అంచెకూలితో)	రు.	అ.	పై.
౧. అపూర్వబ్రహ్మచర్య ప్రహసనము.	... ...	౦	౨	౬
౨. విచిత్రవివాహ ప్రహసనము.	... ...	౦	౨	౬
౩. మహాబధిర ప్రహసనము.	... ...	౦	౨	౬
౪. పునర్నవ ప్రహసనము.	... ...	౦	౨	౬
౫. బలాత్కార గానవినోద ప్రహసనము.	... ...	౦	౨	౬
౬. కలహప్రియా ప్రహసనము.	... ...	౦	౨	౬
౭. మహామహోపాధ్యాయ ప్రహసనము.	... ...	౦	౨	౬
౮. యోగనిద్రా ప్రహసనము.	... ...	౦	౨	౬
౯. మహావంచక ప్రహసనము.	... ...	౦	౨	౬
౧౦. అపహాయకార ప్రహసనము.	... ...	౦	౨	౬
౧౧. కలిపురుష శనైశ్చరవిలాసము.	... ...	౦	౨	౦
౧౨. వేశ్యాప్రియ ప్రహసనము.	... ...	౦	౩	౬
౧౩. కౌతుకవర్ధని- (హాస్యప్రధానమయిన చిన్న నాటకము.)	...	౦	౨	౬
౧౪. వినోదతరంగిణి.	... ...	౦	౨	౦

౧౫. హాస్యసంజీవని, మొదటిభాగము. ౦ ౪ ౬
౧౬. హాస్యసంజీవని, రెండవభాగము. ౦ ౪ ౬
౧౭. హాస్యసంజీవని, మూడవభాగము. ౦ ౪ ౬

రెండవ సంపుటము. VOL. II.

రు. 3-0-0.] నాటకములు. [రు. 2-8-0.

౧౮. బ్రాహ్మవివాహము. ౦ ౩ ౬
౧౯. వ్యవహారధర్మబోధిని. ౦ ౩ ౬
౨౦. తిర్యగ్విద్వన్మహాసభ, మూఢశానురవిజయము-బొమ్మలతో నున్నది. ౦ ౨ ౬
౨౧. మహారణ్యపురాధిపత్యము- (బొమ్మలతో నున్నది). ... ౦ ౩ ౬
౨౨. ప్రహ్లాద నాటకము-(భక్తిప్రధానమైన వచనరూప నాటకము.) ౦ ౪ ౬
౨౩. సత్యహరిశ్చంద్ర నాటకము. ౦ ౮ ౬
౨౪. దక్షిణగోగ్రహణ నాటకము ౦ ౬ ౬
౨౫. వివేకదీపిక -(స్త్రీపునర్వివాహ నాటకము మొదటిమూడంకములు.) ౦ ౪ ౬

మూడవ సంపుటము.—VOL. III.

రు. 3-8-0.] భాషాంతరీకృత నాటకములు. [రు. 3-0-0.

౨౬. చమత్కారరత్నావళి నాటకము. ౦ ౪ ౬
౨౭. రాగమంజరి-(ఇంగ్లీషుననుసరించి తెలిఁగింపఁబడిన నాటకము) ౦ ౮ ౬
౨౮. కల్యాణకల్పవల్లి -(96 పుటలుగల మిక్కిలిరమ్యమైన నాటకము) ౦ ౮ ౬
౨౯. అభిజ్ఞాన శాకుంతలము-(కాళిదాసుని నాటకమునకు తెలుఁగు) ౦ ౧౩ ౦
౩౦. రత్నావళి-(శ్రీహర్షదేవవిరచిత సంస్కృత నాటకమునకు తెలుఁగు) ౦ ౬ ౬
౩౧. మాళవికాగ్నిమిత్రము-(కాళిదాసప్రణీత నాటకమునకు తెలుఁగు) ౦ ౬ ౬
౩౨. ప్రబోధచంద్రోదయము-(కృష్ణమిశ్రుని నాటకమునకు తెలుఁగు) ౦ ౮ ౬
౩౩. వినీసువర్తకచరిత్రము-(ద్విపద ప్రథమ ద్వితీయాంకములు) ... ౦ ౪ ౬

నాల్గవ సంపుటము.—VOL. IV.

రు. 3-8-0.] వచనప్రబంధములు, పద్యకావ్యములు. [రు. 3-0-0.

౩౪. సత్యరాజాపూర్వదేశయాత్రలు మొదటిభాగము. ... ౦ ౬ ౬
౩౫. సత్యరాజాపూర్వదేశయాత్రలు రెండవభాగము. ... ౦ ౬ ౬
౩౬. రాజశేఖరచరిత్రము. ౧ ౨ ౦
౩౭. శుద్ధాంధ్రనిరోష్ఠ్య నిర్వచననైషధము (అచ్చతెలుఁగు) ... ౦ ౪ ౬
౩౮. రసికజనమనోరంజనము-(అచ్చతెలుఁగు శృంగారప్రబంధము.) ... ౦ ౬ ౬
౩౯. శుద్ధాంధ్రభారతసంగ్రహము. ౦ ౬ ౬
౪౦. అభాగ్యోపాఖ్యానము-(పద్యరూపమునయున్న హాస్యప్రబంధము) ౦ ౨ ౦
౪౧. పథకవిలాసము. ౦ ౪ ౬
౪౨. జాన్ గిల్పిన్ లేటగీతములు. ౦ ౧ ౬
౪౩. నీతిదీపిక -(బాలురనిమిత్తము చేయఁబడిన నీతిపద్యముల పుస్తకము) ౦ ౨ ౬

అయిదవ సంపుటము.—VOL. V.

రు. 3-8-0.] స్త్రీలకుపయోగించుకథలు. [రు. 3-0-0

౪౪. సత్యవతీచరిత్ర-(స్త్రీలకానవశ్యకమయినచరిత్ర) ... ౦ ౪ ౬
౪౫. చంద్రమతీచరిత్ర-(స్త్రీలకుపయుక్తమయిననీతిబోధక పుస్తకము) ౦ ౪ ౬
౪౬. సత్యసంజీవని-(స్త్రీలకుపయోగించెడు నీతిబోధకమయినకథ). ౦ ౪ ౬
౪౭. చమత్కారరత్నావళి. ౦ ౨ ౬
౪౮. సతీమణీవిజయము. ౦ ౨ ౦
౪౯. సుమిత్రచరిత్రము. ౦ ౨ ౦
౫౦. రఘుదేవరాజీయము. ౦ ౩ ౦
౫౧. కురంగేశ్వరవర్తకచరిత్రము. ౦ ౨ ౬
౫౨. కళావతీపరిణయము. ౦ ౨ ౬
౫౩. కయ్యాళినిసాదుచేయుట. ౦ ౨ ౬
౫౪. చిత్రకేతుచరిత్రము. ౦ ౨ ౦
౫౫. దానకేసరివిలాసము. ౦ ౨ ౬
౫౬. వైదర్భీవిలాసము. ౦ ౨ ౬
౫౭. భానుమతీకల్యాణము. ౦ ౨ ౬
౫౮. సరసజన మనోభిరామము. ౦ ౨ ౬
౫౯. ధర్మకవచోపాఖ్యానము. ౦ ౨ ౬
౬౦. కుమారద్వయ విలాసము. ౦ ౨ ౬
౬౧. పద్మినీ ప్రభాకరము. ౦ ౨ ౬
౬౨. మాలతీమధుకరము. ౦ ౨ ౬

ఆరవ సంపుటము.—VOL. VI.

రు. 3-8-0.] స్త్రీలకుపయోగించు పుస్తకములు. [రు. 3-0-0.

౬౩. శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి చరిత్రము. ౦ ౬ ౬
౬౪. పత్నీహితసూచని. ౦ ౬ ౬
౬౫. పతిహిత బోధిని. ౦ ౬ ౬
౬౬. స్త్రీనీతిదీపిక-(బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములు) ... ౦ ౧ ౬
౬౭. సత్యాద్రౌపదీ సంవాదము, మాతృపూజ, పితృపూజ. ... ౦ ౧ ౬
౬౮. నీతికథామంజరి-ప్రథమభాగము (పటములతో) ౦ ౯ ౦
౬౯. నీతికథామంజరి-ద్వితీయభాగము (పటములతో)... ... ౦ ౯ ౦
౭౦. దేహారోగ్యధర్మబోధిని-శరీరారోగ్యధర్మములబోధించుపుస్తకము. ౦ ౪ ౬

ఏడవ సంపుటము.—VOL. VII.

రు. 3-8-0.] [రు. 3-0-0.

౭౧. జన్మాంతరము. ౦ ౨ ౬
౭౨. అతిబాల్య వివాహము. ౦ ౨ ౦

౭౩. విగ్రహారాధనము.	౦	౨	౦
౭౪. ఈశ్వరదత్త పుస్తకములు.	౦	౨	౦
౭౫. ఈశ్వరోపాసనము.	౦	౨	౬
౭౬. ప్రార్థన.	౦	౧	౬
౭౭. మానుషధర్మము.	౦	౨	౦
౭౮. విద్యార్థికులధర్మములు.	౦	౨	౦
౭౯. మనుష్యజీవితముయొక్క పరమార్థము, దానిని పొందుమార్గము. ...	౦	౨	౬
౮౦. వైరాగ్యము.	౦	౨	౦
౮౧. విద్యాధురీణుల యర్హకృత్యములు.	౦	౨	౬
౮౨. వర్ణము.	౦	౨	౬
౮౩. హిందూమతములు.	౦	౧	౬
౮౪. స్వయంకృషి.	౦	౨	౬
౮౫. సహాయకస్తకర్తలు.	౦	౨	౦
౮౬. వేశ్యాకాంతల యుపన్యాసము.	౦	౨	౦
౮౭. ఏకమత్యము.	౦	౧	౬
౮౮. దానములు.	౦	౧	౬
౮౯. స్త్రీపునర్వివాహచరిత్ర.	౦	౨	౦
౯౦. స్త్రీపునర్వివాహవిషయికోపన్యాసము.	౦	౨	౬
౯౧. స్త్రీపునర్వివాహవిషయిక ప్రథమవిజ్ఞాపనము.	౦	౨	౬
౯౨. స్త్రీపునర్వివాహవిషయిక ద్వితీయవిజ్ఞాపనము.	౦	౨	౬
౯౩. స్త్రీపునర్వివాహశాస్త్రసంగ్రహము.	౦	౩	౬
౯౪. స్త్రీపునర్వివాహవ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులు ...	౦	౧	౬

ఎనిమిదవ సంపుటము.—VOL. VIII.

రు. 3-3-0.] [రు. 3-0-0.

౯౫. దేశీయమహాసభయు దానియుద్దేశములును.	౦	౪	౬
౯౬. శంకరాచార్యులు.	౦	౧	౬
౯౭. బసవరాజు గవర్రాజుగారి జీవచరిత్రము.	౦	౨	౬
౯౮. జీసస్‌చరిత్రము.			
౯౯. స్వదేశసంస్థాన చరిత్రాదులు.	౦	౬	౬
౧౦౦. విగ్రహతంత్ర విమర్శనము.			
౧౦౧. ఉపన్యాసమంజరి.	౦	౬	౬
౧౦౨. వివేకవర్ధని, మొదటిభాగము.	౦	౬	౬
౧౦౩. వివేకవర్ధని, రెండవభాగము.	౦	౬	౬
౧౦౪. వివేకవర్ధని, మూడవభాగము	౦	౯	౦

తొమ్మిదవ సంపుటము.—VOL. IX.

రు. 4-0-0.] [రు. 3-8-0.

౧౦౫. సంగ్రహవ్యాకరణము. ౦ ౫ ౬

౧౦౬. కావ్యసంగ్రహము. ౦ ౨ ౦

౧౦౭. నీతిచంద్రిక విగ్రహము. ౦ ౧౨ ౬

౧౦౮. నీతిచంద్రిక సంధి. ౦ ౬ ౬

౧౦౯. ఆంధ్రతర్క సంగ్రహము. ౦ ౧ ౬

౧౧౦. శారీరశాస్త్రసంగ్రహము పటములతో నున్నది... ... ౧ ౨ ౦

౧౧౧. జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. ౧ ౨ ౦

౧౧౨. జంతుస్వభావచరిత్రము. ౦ ౧౧ ౦

పదియవ సంపుటము.—VOL. X.

రు. 3-8-0.] [రు. 3-0-0.

౧౧౩. ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము-౧౫౦ పుటలుగలది. ౧ ౨ ౦

౧౧౪. ఆంధ్రకవులచరిత్రము, ద్వితీయభాగము-౧౨౪ పుటలుగలది. ౧ ౨ ౦

౧౧౫. ఆంధ్రకవులచరిత్రము, తృతీయభాగము-౨౧౨ పుటలుగలది. ౧ ౬ ౦

పూర్వకవిప్రణీత గ్రంథములు.

౧. కవిరాజమనోరంజనము- (పురూరవశ్చరిత్ర). ౦ ౯ ౦

౨. మొల్లరామాయణము. ౦ ౧౧ ౦

౩. ప్రభావతీ ప్రద్యుమ్నము. ౦ ౧౩ ౦

౪. పాంచాలీ పరిణయము. ౦ ౬ ౬

౫. రామాభ్యుదయము ౧ ౬ ౦

౬. యయాతి చరిత్రము. ౦ ౬ ౬

౭. విఘ్నేశ్వరము-(పద్యకావ్యము త్రికాండములు) ... ౦ ౫ ౬

౮. అధర్వణకారికలు. ౦ ౨ ౬

౯. ఉత్తరహరివంశము-(నాచనసోమనాథకవి ప్రణీతము.) ... ౧ ౬ ౦

౧౦. చిత్రభారతము ౧ ౬ ౦

౧౧. పంచతంత్రము (నారాయణకవికృతము.) ౦ ౧౩ ౦

౧౨. రాజశేఖరచరిత్రము. (మాదయ్యగారిమల్లనకవిప్రణీతము). ... ౦ ౯ ౦

పూర్వకవిప్రణీతములయిన యీపండ్రెండు పుస్తకములను మొత్తముగాఁగొను వారికంపెకూలిగాక రు. 7- 0- 0. లకియ్యఁబడును. పయి పదిసంపుటములతోను గలిపికొనువారికి రు. 5 లకే యియ్యఁబడును.